మండలాల అభివృద్ధికి రూ.13.25 కోట్లు మంజూరు



ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్ నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల అభివృద్ధి పనులకు రూ.13.25 కోట్లు మంజూరు చేసినట్లు ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి అన్నారు. బుధవారం సీఎం మినీ క్యాంప్ ఆఫీసులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నిధులతో సీసీరోడ్లు, మురికి కాలువలు నిర్మాణాలు శరవేగంగా చేస్తామన్నారు. వర్గల్ మండలానికి రెండు కోట్ల 95 లక్షలు, ములుగు మండలానికి రెండు కోట్ల 30 లక్షలు, మర్కుక మండలానికి కోటి 50 లక్షలు, జగదేవ్పూర్ మండలానికి రెండు కోట్ల 45 లక్షలు, గజ్వేల్ మండలానికి రెండు కోట్ల 35 లక్షలు, కొండపాక ఉమ్మడి మండలానికి కోటి 70 లక్షలు నిధులు కేటాయించినట్లు ఆయన చెప్పారు. నూతనంగా ఏర్పడిన కుక్కునూరు పల్లి మండలం కూడా తగిన విధులు కోటి 70 లక్షల్లో ఖర్చు చేస్తారని ఆయన పేర్కొన్నారు. గ్రామాలు అభివృద్ధి పథంలో నడిపేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీష్ రావు కృషితో నిధులు మంజూరైనట్లు తెలిపారు.

నవతెలంగాణ

1



మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

గురువారం 19 జనవరి 2023

సీసీరోడ్ల నిర్మాణానికి రూ.2.30 కోట్లు మంజూరు



ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి

నవతెలంగాణ-ములుగు

ములుగు మండలంలోని గ్రామాల సీసీరోడ్ల నిర్మాణానికి రూ.2.30 కోట్లు మంజూరు చేసిన సీఎం కేసీఆర్, వైద్య ఆరోగ్య ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్రావులకు ఎఫ్డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. సీఎం కేసీఆర్ గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేస్తున్నారన్నారు. గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రజలకు అనేక రకాల రైతుబంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత కరెంటు, నాణ్యమైన విత్తనాల ఎరువుల సరఫరా, కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, కెసిఆర్ కిట్టు, కంటి వెలుగు, ఆసరా వృద్ధాప్య వికలాంగుల వితంతు పెన్షన్లు, ఇలాంటి ఎన్నో రకాల సంక్షేమ పథకాలను అందిస్తున్నారని తెలిపారు.

వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం



11వ వార్డు కౌన్సిలర్ గంగిశెట్టి చందన రవీందర్

నవతెలంగాణ -గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 11వ వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని వార్డు కౌన్సిలర్ గంగిశెట్టి చందన రవీందర్ అన్నారు. బుధవారం ఆమె నవ తెలంగాణతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్రావు, ఎంపీ కొత్త ప్రభాకర్రెడ్డి, ఎమ్మెల్సీ యాదవ్ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ ఒంటేరు ప్రతాపరెడ్డి కృషితో వార్డును అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామన్నారు. ఇటీవల ముఖ్యమంత్రి కేసీఆర్ రూ.కోటి మంజూరు చేశారన్నారు. ఈ నిధులతో వార్డులో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. సీసీరోడ్లు, మురికి కాల్వల పనులను త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. 2023 ఎన్నికల్లో తిరిగి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి కృషితో వార్డు అభివృద్ధి చెందుతుందని ఆమె అన్నారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామన్నారు. వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందిస్తామన్నారు.

మరోసారి నిర్వాసితులుగా మార్చడం తగదు



నవ తెలంగాణ-కొండపాక

కొండపోచమ్మ, మల్లన్నసాగర్ భూ నిర్వాసితులను మరోసారి నిర్వాసితులుగా మార్చి అన్యాయం చేయడం తగదని డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి శంకర్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర పొలిట్ బ్యూరో మెంబర్ మైస రాములు, డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణులు ఆరోపించారు. కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో ప్రభుత్వం బలవంతంగా స్వాధీనం చేసుకున్నా భూములను పరిశీలించారు ఈ సందర్భంగా శంకర్ మాట్లాడతూ మల్లన్న, కొండపోచమ్మ సాగర్ ల రిజర్వాయర్ ల నిర్మాణం లో సర్వం కోల్పోయిన 22 మంది దళితులు ప్రభుత్వం ఇచ్చిన నష్టపరిహారాన్ని వృధా చేయకుండా కొం డపాక మండలం తిమ్మారెడ్డిపల్లిలోని సర్వే నెం 133/1 శ్రీ గాయత్రి వెంచర్ లో ప్లాట్ లు కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నారని వివరించారు.ఈ ప్లాట్ ల స్థలాన్ని మనోహరాబాద్ కొత్తపల్లి రైల్వే లైన్ నిర్మాణానికి ప్రభుత్వం స్వాధీనం చేసుకొని దళితులను మరొసారి నిర్వాసితులుగా మార్చటం సిగ్గుచేటన్నారు.

కలెక్టర్ హామీలు విలువలేనివా?

భూములను కోల్పోయిన బాధితులు అప్పటి కలెక్టర్ వేంకట్రామ్రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ధరణిలో పేరున్న భూ యజమానికి రూ.20.60 లక్షల నష్టపరిహారాన్ని చెల్లించినందున బాధితులకు అదేప్రాంతంలో ప్లాట్లు కేటాయించి రూ.2 లక్షల నష్టపరిహారం చెల్లిస్తామని హామీని నెరవేర్చకుండా అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆరోపించారు. నిర్వాసితులకు నష్ట పరిహారం చెల్లించాలని బుధవారంనాడు జిల్లా అదనపు కలెక్టర్ శ్రీ నివాస్ రెడ్డికి వినతిపత్రం సమర్పించగా కోర్టుకు వెల్లుమని నిర్లక్ష్యం సమాధానం చెప్పడం తగదని హితవు పలికారు.అదనపు కలెక్టర్ ప్రజలకు జావాబుదారిగా ఉండాలి కాని నిర్లక్ష్యం గా వ్యవహరించడం తగదన్నారు.అదనపు కలెక్టర్ పై చర్యలు తీసుకొవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో భూ బాధితులు మండల అధ్యక్షుడు అంజి, మహేందర్, బాబు, శీను, మల్లయ్య, రవేందర్, కుమార్, లింగం, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ బలోపేతానికి కృషి



- బీఆర్ఎస్ పార్టీ నేత మల్లేష్ యాదవ్

నవతెలంగాణ- గజ్వేల్

గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలో బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తున్నట్లు గజ్వేల్ బీఆర్ఎస్ పార్టీ నేత మల్లేష్ యాదవ్ అన్నారు. బుధవారం నవతెలంగాణతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాలు తిరిగి అధికారంలోకి తెస్తాయని ధీమా వ్యక్తం చేశారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డుల్లో పార్టీ బలోపేతానికి కార్యకర్తలు నాయకులు కృషి చేస్తున్నారని చెప్పారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి హరీశ్రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, ఎఫ్డిసి చైర్మన్ ప్రతాప్ రెడ్డి పార్టీ బలోపేతానికి కావాల్సిన సూచన సలహాలు ఇస్తున్నారని తెలిపారు. తెలంగాణ సంక్షేమ పథకాలు ప్రజలందరికీ చేరుతున్నాయని తెలిపారు. గజ్వేల్ మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నామన్నారు.

మున్నూరు కాపు జిల్లా అధ్యక్షుడికి ఘన సన్మానం



నవతెలంగాణ-కొల్చారం

మున్నూరు కాపు సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా ఇటీవల ఇంద్రకరణ్ గ్రామానికి చెందిన యాదగిరి పటేల్ ఎన్నికయ్యారు. సంగారెడ్డిలో ఆ సంఘం నాయకులు పట్లోళ్ల సురేష్ పటేల్ ఆధ్వర్యంలో యాదగిరి పటేల్ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు యాదగిరి పటేల్ మాట్లాడుతూ మున్నూరు కాపు సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. సంఘాన్ని మరింత బలోపేతం చేస్తానని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మున్నూరు కాపు సంఘం నాయకులు పట్లోళ్ల విద్యాసాగర్ పటేల్, అశోక్ పటేల్ (అడ్వకేట్), పట్లోళ్ల అనిల్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.







గులాబీ శ్రేణుల్లో జోష్

- ఖమ్మం తరలిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు
- బీజేపీని గద్దెదించడమే లక్ష్యం
- లెఫ్ట్, ఆప్, ఎస్పీ, బీఆర్ఎస్ నేతల పిలుపు

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రతినిధి

ఖమ్మంలో బుధవారం నిర్వహించిన సభ బీఆర్ఎస్ శ్రేణుల్లో జోష్ నింపింది. ఉమ్మడి మెదక్ జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు ఖమ్మం సభకు భారీగా తరలివెళ్లారు. దారులన్నీ ఖమ్మం వైపే అన్నట్లుగా బీఆర్ఎస్ కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు లక్షలాదిగా సభకు తరలివెళ్లారు. బీజేపీకి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా పనిచేస్తున్న రాజకీయ శక్తుల్ని ఐక్యం చేసే లక్ష్యంతో జరిపిన సభకు సీపీఐఎం, సీపీఐ, ఆమ్ ఆద్మీ, సమాజ్వాది పార్టీ కలిసి రావడంతో ఆ ఐక్యత క్షేత్ర స్థాయిలోనూ బలపడే అవకాశముంది. కేరళ, పంజాబ్, ఢిల్లీ ముఖ్యమంత్రులతో పాటు సీఎం కేసీఆర్ ప్రసంగాలు కూడా ప్రజల్ని ఆలోచింపచేశాయి. ఖమ్మం జిల్లాలో బుధవారం బీఆర్ఎస్ నిర్వహించిన భారీ బహిరంగ సభకు సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట జిల్లాల్లోని అన్ని నియోజకవర్గాల నుంచి గులాబీ శ్రేణులు భారీగా తరలిపోయారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులు తమ ప్రాంతాల నుంచి పార్టీ కార్యకర్తలు, నాయకులు కలిసి సభకు వెళ్లారు. కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల సమీప ప్రాంతాల నుంచి కూడా ఖమ్మం సభకు జనం వెళ్లారు. నారాయణఖేడ్, జహీరాబాద్, మెదక్, నర్సాపూర్, సంగారెడ్డి, పటాన్చెరు, నర్సాపూర్, గజ్వేల్, సిద్దిపేట, దుబ్బాక, హుస్నాబాద్ నియోజకవర్గాల్లోంచి బీఆర్ఎస్ కార్యకర్తలు భారీగా సభకు పోయారు. ముఖ్యమైన నాయకులు, ప్రజా ప్రతినిధులు వాహనాల్లో వెళ్లారు. వాహనాలు బయలుదేరే సమయంలో పార్టీ ముఖ్య నాయకులు జెండా ఊపారు. సంగారెడ్డిలో బీఆర్ఎస్ జిల్లా పార్టీ అధ్యక్షులు, చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింత ప్రభాకర్ నేతృత్వంలో భారీగా వెళ్లారు. నారాయణఖేడ్ ఏరియాలో ఎమ్మెల్యే మహారెడ్డి భూపాల్రెడ్డి, జహీరాబాద్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే మాణిక్యరావు, ఎంపీ బీబీ పాటిల్, పటాన్చెరులో ఎమ్మెల్యే గూడెం మహిపాల్రెడ్డి ఖమ్మం సభకు జనాల్ని తరలించారు. దుబ్బాలో సిద్దిపేట జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎంపీ కొత్త ప్రభాకర్రెడ్డి, గజ్వేల్లో అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, హుస్నాబాద్లో ఎమ్మెల్యే సతీష్కుమార్, నర్సాపూర్లో ఎమ్మెల్యే మదన్రెడ్డి, మెదక్లో ఎమ్మెల్యే, పార్టీ జిల్లా అధ్యక్షులు పద్మాదేవెందర్రెడ్డితో పాటు ఎమ్మెల్సీలు శేరి సుభాష్రెడ్డి, యాదవరెడ్డి నాయకత్వంలో ఖమ్మం వెళ్లారు. ఖమ్మంలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆవిర్భవ సభ పార్టీ శ్రేణుల్లో జోష్ను నింపిందనే చెప్పాలి. దేశ రాజకీయాల్లో విస్తరించాలనే లక్ష్యంతో పాటు బీజేపీని గద్దెదించాలనే రాజకీయ కర్తవ్యంతో నిర్వహించిన సభకు లక్షలాదిగా జనం తరలిరావడంతో సభకు అనూహ్య స్పందన వచ్చిందనే అభిప్రాయాన్ని నేతలు వ్యక్తం చేస్తున్నారు. కేసీఆర్ చేపట్టిన బీజేపీ వ్యతిరేక పోరాటం రాబోయే కాలంలో మరింత శక్తివంతంగా ముందుకు పోతుందని పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు పేర్కొంటున్నారు. సభ జరిగిన తీరును చూశాక తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ను మాత్రమే ఆదరిస్తున్నారనేది స్పష్టమైందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఖమ్మం సభ సక్సస్ అయిన తీరును బట్టి ఉమ్మడి మెదక్ జిల్లాలో 11 అసెంబ్లీ, రెండు ఎంపీ సీట్లను బీఆర్ఎస్ కైవసం చేసుకుని తీరుతుందని ఆ పార్టీ సీనియర్ ఎమ్మెల్యే భూపాల్రెడ్డి తెలిపారు. బీజేపీకి తెలంగాణలో తావులేదని, ఉమ్మడి మెదక్ జిల్లాలో ఆ పార్టీకి ఉన్న సీటు కూడా గల్లంతవ్వడం ఖాయమని ఆయన అభిప్రాయపడ్డారు.

క్షేత్ర స్థాయిలో బీజేపీ వ్యతిరేక పోరాటం

ఖమ్మం సభకు వామపక్ష నేతలతో పాటు ఆమ్ ఆద్మీ, ఎస్పీ నేతలు కూడా హాజరయ్యారు. దేశ వ్యాప్తంగా బీజేపీ, ఆర్ఎస్ఎస్ విధానాలకు వ్యతిరేకంగా రాజకీయ పోరాటం చేస్తున్న పార్టీలు ఐక్యంగా సభలో పాల్గొనడంపై చర్చ జరుగుతోంది. వామపక్షాల్లో సీపీఐ(ఎం)కు చాలా ప్రాంతాల్లో ఓటు బ్యాంకు ఉంది. ప్రజల్లో మంచి ఆదరణ ఉంది. సీపీఐ కూడా కొన్ని ప్రాంతాల్లో పట్టుకల్గి ఉంది. ఢిల్లీ సీఎం, ఆప్ అధినేత కేజ్రీవాల్ పట్ల కూడా యువత, విద్యావంతుల్లో ఆదరణ ఉంది. సమాజ్వాది పార్టీ అధినేత, యూపీ మాజీ సీఎం అఖిలేష్యాదవ్ ప్రభావం కూడా తెలంగాణలో బలంగా ఉండే అవకాశముందనే చర్చ మొదలైంది. క్షేత్ర స్థాయిలోనూ ఈ పార్టీల శ్రేణులు బీజేపీకి వ్యతిరేకంగా పోరాడడం, నిలబడడం మరింత పెరుగుతుందని పలువురు పేర్కొంటున్నారు. సంగారెడ్డి, సిద్దిపేట, మెదక్ జిల్లాల్లో ప్రజల్ని మరింత చైతన్యం చేయడ ద్వారా బీజేపీని విస్తరించకుండా అడ్డుకునే అవకాశాలెక్కువున్నాయి.

పేదలకు ఇచ్చిన ఇంటి పట్టాలకు స్థలం కేటాయించాలి







- సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి

నవతెలంగాణ-కొమురవెల్లి

ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం ఇచ్చిన ఇంటి పట్టాలకు స్థలం కేటాయించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం లబ్దిదారులతో కలిసి సీపీఎం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ ఐనాపూం గ్రామంలో 1999లో సర్వే నెం 213ఏలో ఇండ్లు లేని నిరుపేదలకు ప్రభుత్వం రెండు ఎకరాల ఇరవై గుంటలకు పట్టాలు ఇచ్చిన పేదల భూములను వెంటనే లబ్దిదారులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గ్రామంలో పేదలకు ఇండ్ల స్థలాల పట్టాలు ఇచ్చిన భూమిని కొందరు అక్రమంగా పట్టా చేసుకొని పేదలకు అన్యాయం చేస్తున్నారన్నారు. పేదలకు ఇచ్చిన భూములను అక్రమంగా ఆక్రమించుకోవాలని చూస్తున్న వారిపై కేసులు నమోదు చేసి శిక్షించాలని డిమాండ్ చేశారు. అక్రమంగా ధరణిలో నమోదు చేసుకున్న పట్టాను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. స్థలం ఉన్న నిరుపేదలకు ఇంటి నిర్మాణానికి మూడు లక్షల రూపాయలు ఇస్తామని ప్రకటించారని, ఈ స్థలాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇండ్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు, మాజీ జెడ్పీటీసీ దాసరి కళావతి, సీపీఎం మండల కార్యదర్శి శెట్టిపల్లి సత్తిరెడ్డి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాళ్ల బండి శశిధర్, సర్పంచులు చెరుకు రమణారెడ్డి, తాడూరి రవీందర్, నాయకులు తేలు ఇస్తారి, సిపిఎం జిల్లా సభ్యులు సనాది భాస్కర్, ఉల్లంపల్లి సాయిలు, వేములవాడ ప్రమీల ఉల్లంపెల్లి నరసవ్వ,లక్ష్మి నరసవ్వ నాగవ్వవ, విజయలక్ష్మి నూర్ బి యాదవ, నవిత ,కళావతి, చంద్రభూషణం రాములు, భూమయ్య, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

మతోన్మాదానికి వ్యతిరేకంగా ఉద్యమాలు నిర్మిస్తాం

నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

లౌకిక శక్తులను ఏకం చేసి మతోన్మాదానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు నిర్మిస్తామని సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యదర్శి ఆముదాల మల్లారెడ్డి అన్నారు. సీపీఎం సిద్దిపేట జిల్లా కార్యాలయంలో బుధవారం జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మల్లారెడ్డి మాట్లాడుతూ దేశంలో రోజురోజుకు మతోన్మాదుల ఆగడాలు పెరిగిపోతున్నాయన్నారు. దళితులు, గిరిజనులు, మైనార్టీలు, మహిళలు, అణగారిన పేదలపై కులాలు, మతం పేరుతో ప్రజల్ని విడదీసి దాడులు దౌర్జన్యాలు చేస్తున్నారని అన్నారు. పేదలు, మధ్యతరగతి ప్రజలు వినియోగించే నిత్యావసర వస్తువుల ధరలను విపరీతంగా పెంచి, పెట్టుబడిదారులకు సబ్సిడీలు రాయితీలు ఇచ్చి, ధనవంతులు వినియోగించే విలాసవంతమైన సరుకులపై ధరలు తగ్గించి.. పేదలపై మోయలేని భారాలు మోపుతున్నారన్నారు. సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాళ్ల బండి శశిధర్, కాముని గోపాలస్వామి, ఎల్లయ్య, చొప్పరి రవికుమార్, నాయకులు బండారు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

త్రిబుల్ఆర్ వద్దే వద్దు..

161 జాతీయ రహదారిపై రైతుల రాస్తారోకో

నవతెలంగాణ-పుల్కల్



అన్నం పెట్టే రైతన్న నోట్లో మట్టి కొట్టేలా ప్రభుత్వం భూములను లాక్కోవడం సరికాదని.. పంట పొలాల్లో నుంచే వేయాలనుకుంటున్న త్రిబుల్ ఆర్ వద్దే వద్దు అంటూ రైతన్నలు రోడ్డెక్కారు. తమకు జీవనాధారంగా ఉన్న భూములను ఎట్టి పరిస్థితుల్లోనూ వదులుకోబోమని స్పష్టం చేశారు. కాగా పుల్కల్ ఉమ్మడి మండల పరిధిలోని తాడ్దాన్పల్లి గ్రామ శివారులో ఉన్న ఎమ్మెస్ కళ్యాణ మండపంలో బుధవారం సంగారెడ్డి అదనపు కలెక్టర్ వీరారెడ్డి పలు గ్రామాల రైతులతో త్రిబుల్ ఆర్పై ప్రజాభిప్రాయ సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వ్యతిరేకంగా పలు గ్రామాల రైతులు ఒక్కసారిగా రోడ్డుపైకి వచ్చి నిరసన తెలిపారు. తమ పచ్చని పంట పొలాల్లో నుంచి త్రిబుల్ ఆర్ రోడ్డు విస్తరణ పనులు చేపట్టడం సరికాదన్నారు. సుమారు 450 ఎకరాల్లో నుంచి త్రిబుల్ ఆర్ రోడ్డుపనులు వేయడం దుర్మార్గమన్నారు. భూమినే నమ్ముకుని జీవిస్తున్న వందలాది కుటుంబాల నోట్లో మట్టి కొట్టే విధంగా ఈ త్రిబుల్ ఆర్ నిర్మించడం ఏంటని ప్రశ్నించారు. ప్రాణాలైనా ఇస్తాం కానీ.. భూములను మాత్రం ఎట్టి పరిస్థితుల్లో ఇవ్వబోమని రైతులు స్పష్టం చేశారు. దీంతో చేసేదేమీ లేక అధికారులు వెనుతిరుగారు. రైతులకు అండగా సీపీఐ(ఎం) నాయకులు సదరు కల్యాణ మండపం గేటు ఎదుట రైతులతో గంట పాటు రాస్తారోకో నిర్వహించారు. దీంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి త్రిబుల్ ఆర్ కింద భూములు కోల్పోతున్న ప్రతీ రైతు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు. టీజేఎస్ మహిళా విభాగం నాయకురాలు లక్ష్మి, జిల్లా అధ్యక్షులు తుల్జా రెడ్డి ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోండి



నవతెలంగాణ-గజ్వేల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని గజ్వేల్లో గురువారం ప్రారంభిస్తున్నామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, మున్సిపల్ కమిషనర్ విద్యాధర్ తెలిపారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని మొదటి వార్డులో కౌన్సిలర్ బొగ్గుల చందుతో కలిసి పరిశీలించారు. కంటి పరీక్షలకు వచ్చేవారు ఆధార్ కార్డు, రేషన్ కార్డులను తీసుకొని రావాలని సూచించారు. ఉదయం 9 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుందన్నారు. ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు ప్రారంభిస్తారన్నారు. కార్యక్రమంలో వైద్య మెడికల్ ఆఫీసర్ హిరన్ మహి, డి ఈ ఓ లిఖిత్, మాధురి, మున్సిపల్ శాఖ అధికారులు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

ఖమ్మం సభకు తరలివెళ్లిన తొగుట మండల బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-తొగుట





ఖమ్మంలో జరిగిన బీఆర్ఎస్ బహిరంగ సభకు తొగుట మండల బీఆర్ఎస్ నాయకులు తరలి వెళ్లారు. బుధవారం మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు జీడిపల్లి రాంరెడ్డి, సొసైటీ చైర్మన్ కె. హరికృష్ణా రెడ్డి, వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, మార్కెట్ కమిటీ ఛైర్మన్, వైస్ చైర్మన్ దోమల కొమురయ్య,కంది రాంరెడ్డి,మండల సర్పంచ్,ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సిరినేని గోవర్ధన్ రెడ్డి, కంకణాల నర్సింలు, మాజీ మండల అధ్యక్షులు చిలువేరి మల్లారెడ్డి, కుంభాల శ్రీనివాస్,ఎంపీటీసీ కొమ్ము శరత్,సర్పంచ్ బొడ్డు నర్సింలు, నాయకులు కుంభం రఘోత్తంరెడ్డి, మంగ నర్సింలు, సుతారి రమేష్, పత్కుల వెంకటేశం, తగరం అశోక్, ఎల్లం, బాల్ రెడ్డి, జంగిడి భిక్షపతి,బాలరాజు,మంతురి రమేష్,గొడుగు ఐలయ్య,చిట్టి,భైరయ్య,సుతారి రాంబాబు, ప్రవీణ్, కొల శ్రీకాంత్ గౌడ్, అంజి తది తరులు పాల్గొన్నారు.

చెలిమె తండావాసులకు రుణపడి ఉంటా

సినీ నటుడు సోనూసూద్

నవతెలంగాణ-మద్దూరు

చెలిమె తండా గ్రామస్తులకు రుణపడి ఉంటానని సినీ నటుడు సోనూసూద్ అన్నారు. దూల్మిట్ట మండలంలోని దుబ్బ తండా గ్రామపంచాయతీ శివారు చెలిమె తండాలో సోనూసూద్ విగ్రహం ఏర్పాటు చేసి గుడి కట్టడంతో ఆ గ్రామాన్ని సందర్శించారు. తనపై ప్రేమతో తన విగ్రహాన్ని ఏర్పాటు చేసిన చెలిమె తండా ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటానని అన్నారు. గ్రామ ప్రజలు చూపించిన ప్రేమ నా జీవితంలో ఎప్పటికీ మరువలేదన్నారు. కార్యక్రమంలో మద్దూరు జెడ్పిటిసి గిరి కొండల్ రెడ్డి, గొర్రెల మేకల పెంపక దార్ల సొసైటీ సంఘం డైరెక్టర్ ఆలేటి యాదగిరి సర్పంచ్ సుజాత శ్రీనివాస్, ఎంపీటీసీ నంతు, బైరాన్ పల్లి సర్పంచ్ బండి శ్రీనివాస్ గౌడ్ , తండావాసులు పాల్గొన్నారు.





సినీ నటుడు సోనూసూద్కు ఘనస్వాగతం

నవతెలంగాణ-చేర్యాల: చేర్యాల, దూల్మిట్ట మండలాల్లో ప్రముఖ సినీ నటుడు సోనూసూద్ పర్యటన సందర్భంగా బుధవారం చేర్యాల పట్టణానికి చేరుకోవడంతో యువకులు ఘన స్వాగతం పలికారు. కొత్త బస్ స్టాండ్ నుంచి అంగడి బజారు వరకు యువత భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. దారి పొడవునా హీరో, హీరో నినాదాలతో హెూరెత్తించారు. తమ అభిమాన నటుడిని చూసేందుకు అభిమానులు భారీగా తరలిరావడంతో భారీగా ట్రాఫిక్ స్తంభించింది. ఈ సందర్భంగా నటుడు సోనూసూద్ కు చేర్యాలకు ప్రఖ్యాతి గాంచిన నకాషి పెయింటింగు చిత్రకళ ఫోటో ను అభిమానులు బహూకరించారు. ఈ సందర్భంగా నటుడు సోనూసూద్ చిన్నపాపను ఎత్తుకొని ముద్దాడడం అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది.

హిందీ ప్రతిభా పరీక్ష షెడ్యూల్ ఆవిష్కరణ



నవ తెలంగాణ - సిద్దిపేట

రాష్ట్ర భాష హిందీ ప్రచారమండలి, హిందీ ఉపాధ్యాయ ఫోరం సిద్దిపేట జిల్లా ఆధ్వర్యంలో హిందీ ప్రతిభ పరీక్ష షెడ్యూల్ను జిల్లా విద్యాధికారి శ్రీనివాస్రెడ్డి ఆవిష్కరించారని ఆ సంఘం నాయకులు తిరుపతిరెడ్డి, సుధాకర్ తెలిపారు. బుధవారం డీఈఓ శ్రీనివాసరెడ్డి పరీక్ష షెడ్యూల్ ను ఆవిష్క రించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయిలో 20న, మండల స్థాయిలో 30న, జిల్లాస్థాయిలో ఫిబ్రవరి 05న పదవ తరగతి విద్యార్థులకు హిందీ ప్రతిభా పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పాఠశాల స్థా యిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థాయిలో ఉన్న విద్యార్థులు, మండల స్థాయి లో జరిగే పరీక్ష రాసి అక్కడ ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో ఉన్న విద్యా ర్థులు, జిల్లా స్థాయిలో జరిగే పరీక్షలో పాల్గొంటారని తెలిపారు. జిల్లా స్థాయిలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థాయి విద్యార్థులను గుర్తించి గుర్తింపు పత్రాలను అందిస్తామని తెలిపారు. కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని పాఠశాలల్లో నిర్వహించి, కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సెక్టోరియల్ అధికారులు పి.రామస్వామి, బి.భాస్కర్, రంగనాథస్వామి, రమేష్, పి.వెంకటరాజం, ఎ.శివకుమార్, టి.శ్రీనివాస్ పాల్గొన్నారు.

జెండా వద్ద అంబేద్కర్ ప్రతిమ పెట్టాలే



నవతెలంగాణ-కొండపాక

గణతంత్ర దినోత్సవం సందర్భంగా జెండా ఆవిష్కరణ దగ్గర అంబేద్కర్ ప్రతిమను తప్పనిసరిగా పెట్టే విధంగా ఆదేశాలు జారీ చేయాలని కోరుతూ బుధవారం సిద్దిపేట కలెక్టర్ కార్యాలయ పరిపాలన అధికారికి డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బాబా సాహెబ్ అంబేద్కర్ గారు ప్రపంచ దేశాలన్నింటిలో గొప్ప రాజ్యాంగాన్ని 2సంవత్సరాల 11 నెలల18 రోజులలో గొప్ప రాజ్యాంగాన్ని రచించి మనకు అందించిన మహనుభావుడి పొటోలు పెట్టకుండా జెండా ఆవిష్కరణ చేయటం సమంజసం కాదు కాబట్టి ప్రతి జెండా వద్ద అంబేద్కర్ గారి ప్రతిమను పెట్టి బావి తరాలకు అంబేద్కర్ గారి గురించి తెలిసేవిధంగా చూడవల్సిన బాధ్యత మనమిద ఉన్నది కాబట్టి ప్రతి ఒక్కరు తప్పని సరిగా పాటించాలని దళిత బహుజన ఫ్రంట్ పక్షాన విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఎంఆర్పిఎస్ పొల్యూట్ బ్యూరో మెంబర్ మైస రాములు, డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి, డిబిఎఫ్ జిల్లా ప్రదాన కార్యదర్శి బ్యాగరి ఎం ఆర్ పి ఎస్ అద్యక్షులు అంజనేయులు పాల్గొన్నారు.

విద్యార్థిని రక్తం వచ్చేటట్టు కొట్టిన ఉపాధ్యాయుడు





- పుల్లూరు ప్రాథమిక పాఠశాలలో ఘటన
- విచారణ చేసి చర్యలు తీసుకుంటాం: ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డి

నవతెలంగాణ- సిద్దిపేటరూరల్

ఉపాధ్యాయుడు విద్యార్థిని రక్తం వచ్చేటట్టు కొట్టిన ఘటన సిద్దిపేట రూరల్ మండల పరిధిలోని పుల్లూరు ప్రాథమిక పాఠశాలలో బుధవారం జరిగింది. స్థానికులు విద్యార్థుల తల్లిదండ్రులు తెలిపిన వివరాల ప్రకారం... పుల్లూరు ప్రాథమిక పాఠశాలకు చెందిన విద్యార్థులు నలుగురు విరామ సమయంలో టాయిలెట్స్ కోసం బయటకు వెళ్లి ఆలస్యంగా వచ్చారు. దీంతో ఉపాధ్యాయుడు శ్రీనివాస్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ విద్యార్థులను కర్రతో కొట్టాడు. ఇద్దరు విద్యార్థుల చేతి వేళ్లు, వీపుపై కర్రతో వాతలు వచ్చేలా కుట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. విద్యార్థులు ఇంటికి వెళ్లి తల్లిదండ్రులకు తెలపడంతో వారిని స్థానిక ప్రథమ చికిత్సకు తీసుకెళ్లి వైద్యం అందించారు. సాయంత్రం ఉపాధ్యాయులు పాఠశాల నుంచి వెళ్లిపోవడంతో గురువారం ఉపాధ్యాయులను అడుగుతామంటూ విద్యార్థులు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజా నరసయ్యను విచారణ కోరేందుకు ప్రయత్నించగా ఫోన్ లిఫ్ట్ చేయలేదు. ఎంఈఓ శ్రీనివాస్ రెడ్డిని సంప్రదించగా ఉపాధ్యాయులు కొట్టిన మాట వాస్తవమేనని, గురువారం ఉదయం పాఠశాలకు వచ్చి విచారణ చేసి చర్యలు తీసుకుంటామన్నారు.

'బెస్ట్ అవైలబుల్ స్కీం' కోసం దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-సంగారెడ్డి

షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన ఇంగ్లీష్ మీడియం విద్యను అందిం చేందుకు బెస్ట్ అవైలబుల్ పథకం కింద ఆసక్తి గల పాఠశా లల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ ఇన్చార్జ్ ఉపసంచాలకులు జగదీష్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునే విద్యాసంస్థలు విద్యాబోధనలో ఉన్నత ప్రమాణాలు కలిగి ఉండాలన్నారు. గత ఐదేండ్లలో 10వ తరగతి ఫలితాలలో 90 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత పొంది ఉండాలన్నారు. అందులో 50 శాతం మంది విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. విద్యతో పాటు విద్యార్థి సమగ్ర అభివృద్ధికోసం సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట, పాటల యందు తగు ఏర్పాటు కలిగి ఉండాలన్నారు. ఈ పథకం క్రింద దరఖాస్తు చేసుకొను వారు సీబీఎస్ సి/ఐ సి ఎస్ సి/యస్.యస్.సి బోర్డు గుర్తింపు పొంది ఉండాలని తెలిపారు. పాఠశాలలో రెసిడెన్షియల్ సౌకర్యం ఉంటే వారికి రెసిడెన్షియల్ విద్యార్థులను కేటాయించి ప్రతి విద్యార్థికి విద్యా బోధన, వసతి, భోజనం ఏర్పాటు నిమిత్తం మరియు పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, యునిఫారం మొదలగునవి సరఫరా చేయాల్సి ఉంటుందన్నారు. హాస్టల్ వసతి లేని పాఠశాలలకు డే- స్కాలర్లను కేటాయించి వారికి విద్యా బోధన మరియు బోధన సామగ్రితో పాటు యూనిఫాం మొదలగు వాటి నిమిత్తం పాఠశాల డే - స్కాలర్ ఫీజు ను లేదా జిల్లా స్థాయి కమిటి నిర్ణయించిన ప్రకారము ఫీజు ప్రతి విద్యార్థికి చెల్లిస్తారని తెలిపారు. ఆసక్తి, అర్హతలు కలిగి ఉన్న ఇంగ్లీష్ మీడియం పాఠశాలల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తు ఫారములు సంగారెడ్డి జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి కార్యాలయంలో లభిస్తాయని, పూర్తి చేసిన దరఖా స్తులను అదే కార్యాలయంలో అందజేయాలని సూచిం చారు. దరఖాస్తులను నమోదు చేసుకోవడానికి ఈనెల 31 చివరి తేదీ అన్నారు. ఇతర వివరాల కోసం జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి కార్యాలయంలో నేరుగా, లేదా 8179715513లో సంప్రదించవచ్చని సూచించారు.

ఉచిత ఫౌండేషన్ కోర్స్ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఎస్సీ అభ్యర్థులకు గ్రూప్-2, 3, 4 పోటీ పరీక్షలపై మూడు నెలల ఉచిత ఫౌండేషన్ కోర్సు (నాన్ రెసిడెన్షియల్ పద్ధతిలో శిక్షణ) నిర్వహించనున్నట్టు జిల్లా ఉప సంచాలకులు జగదీ ష్ ఒక ప్రకటనలో తెలిపారు. షెడ్యూల్డ్ కులాల(ఎస్సీ)కు చెందిన అభ్యర్థులు నిర్దేశిత వెబ్సైట్ ఉఉఉ.ంరబసం- ్ఱుఅaఅaఅa.ఉఉఉ.ఱఅలో ఈ నెల 17 నుంచి 31వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. తల్లిదండ్రుల వార్షిక ఆదా యం రూ.3 లక్షలకు మించరాదని, ఏదైని డిగ్రీ ఉత్తీర్ణులైన నిరుద్యోగ అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. జనవరి 2022 తర్వాత తీసుకున్న ఆదాయ ధ్రువీకరణ పత్రం సమ ర్పించాలన్నారు. గతంలో జిల్లా స్టడీ సర్కిల్లో, హైదరాబాద్లో ప్రధాన స్టడీ సర్కిల్లో శిక్షణ పొందిన వారు, ప్రస్తుతం ఇతర కోర్సులు చదువుతున్నవారు అనర్హులని స్పష్టం చేశారు. అభ్య ర్థుల ఎంపిక మెరిట్ ఆధారంగా ఉంటుందని, పూర్తి వివరా లకు పై చూపిన వెబ్సైట్లో పరిశీలించాలన్నారు.సందేహాల నివృత్తికి ఫోను నెంబరు 9866187330/ 9849907051లలో సంప్రదించవచ్చని సూచించారు.

సమీకృత మార్కెట్ నిర్మాణ పనులు వేగవంతం చేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న సమీకృత మార్కెట్ సముదాయం పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. బుధవారం కలెక్టర్ శరత్ అదనపు కలెక్టర్ రాజర్షి షా తో కలిసి ఆకస్మికంగా సంగారెడ్డిలో నిర్మిస్తున్న సమీకృత మార్కెట్ సముదాయ పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మార్కెట్ సముదాయ పనులు పూర్తయితే పట్టణ ప్రజలకు అందుబాటులోకి వచ్చి ఒకే చోట అన్ని విక్రయాలు జరగడంతో ఇబ్బందులు తీరుతాయన్నారు. రాత్రింబవళ్లు పనుల పూర్తి పై దృష్టి సారించాలని సంబంధిత కాంట్రాక్టర్‌కు సూచించారు. పనుల వేగవంతానికి, నాణ్యతను పర్యవేక్షించాలని పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశించారు. జాప్యానికి తావివ్వకుండా త్వరితగతిన సమీకృత మార్కెట్ సముదాయ నిర్మాణం పూర్తి కావాలన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ రాజర్షి షా, పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ అధికారులు పాల్గొన్నారు.

భూ కబ్జాలపై కఠిన చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్‌లో ప్రభుత్వ స్థలంలో రాత్రికి రాత్రే భూ కబ్జాలు చేస్తూ.. నిర్మించిన ఇళ్లను అధికారులు వెంటనే కూల్చివేయాలని కౌన్సిలర్, బొల్లారం బీఆర్ఎస్ అధ్యక్షులు హనుమంత రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ స్థలాలను రాత్రికి రాత్రే అక్రమార్కులు భూకబ్జాలకు పాల్పడుతూ ఇల్లు నిర్మిస్తున్నారన్నారు. అయినప్పటికీ హుడా, మున్సిపల్, రెవెన్యూ అధికారులు చోద్యం చూస్తున్నారని ఆరోపించారు. అధికారులు వెంటనే ఆ అక్రమ కట్టడాలను కూల్చివేసి.. కబ్జా చేసిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



భెల్ ఆసుపత్రిలో రోగుల సౌకర్యార్థం లిఫ్ట్ ఏర్పాటు

నవతెలంగాణ-రామచంద్రాపురం

రోగుల సౌకర్యార్థం భెల్ టౌన్షిప్‌లోని జనరల్ ఆసుపత్రిలో బుధవారం నూతన సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన లిఫ్ట్‌ను భెల్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వరదరాజన్, జనరల్ మేనేజర్ సుధీర్ బాబు ప్రారంభించారు. విశ్రాంత ఉద్యోగులు, మహిళలు, వికలాంగులకు సులభతరం ఉండే విధంగా యాజమాన్యం ఆసుపత్రిలో లిఫ్ట్ నిర్మాణాన్ని చేపట్టింది. నూతన సాంకేతికతతో అందులు సైతం ఈ లిఫ్ట్‌ను సులభంగా ఆపరేట్ చేసే విధంగా నిర్మించినట్లు అధికారులు తెలిపారు. భెల్ అధికార కార్మిక సంఘం అధ్యక్షులు రెహమాన్, ప్రధాన కార్యదర్శి దామోదర్ రెడ్డి మరియు అధికారులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కంటి వెలుగులో భాగస్వాములవ్వండి

నవతెలంగాణ-అమీన్‌పూర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, మున్సిపల్ కమిషనర్ సుజాత కోరారు. బుధవారం అమీన్‌పూర్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో వారు మాట్లాడారు. రెండో విడత కంటి వెలుగు కార్యక్ర మంలో భాగంగా అమీన్‌పూర్ మున్సిపాలిటీ పరిధిలోని అన్ని కాలానిల్లో ఇప్పటికే విస్తృతంగా ప్రచారం నిర్వహించి అవగాహన కల్పించామన్నారు. 18 ఏండ్లు పైబడిన వారందరూ ఈ అవకాశాన్ని వినియోగించుకో వాలన్నారు. మెడికల్ ఆఫీసర్ స్వాతి, కౌన్సిలర్ బాశెట్టి కృష్ణ, వార్డు ఆఫీసర్లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, మెప్మా సిబ్బంది, వైద్య సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మైనార్టీస్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాలలో అడ్మిషన్స్ ప్రారంభం

నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ జూనియర్ కళాశాల సంగారెడ్డి బాలురు-1 సంగారెడ్డిలో ఎంపీసీ, బైపిసి, ఇంగ్లీష్ మీడియం ప్రథమ సంవత్సరానికి అడ్మిషన్లు ప్రారంభం ప్రారంభించినట్టు కళాశాల ప్రిన్సిపాల్ నజీర్ హైమద్ ఖాన్ ఓ ప్రకటనలో తెలిపారు. టీఎంఆర్ జెసి బాలురు-1, 2023-24 విద్యా సంవత్సరానికి ఎంపీసీ బైపిసి కోర్సుల్లో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరం అడ్మిషన్ల కోసం దరఖాస్తులు ప్రారంభం అయ్యాయన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు ఈనెల 30 వరకు కళాశాలలో ఆఫ్‌లైన్ దరఖాస్తులను సమర్పించాలన్నారు. ఆన్‌లైన్ దరఖాస్తులు www.tmreis. telangana.gov.in వెబ్‌సైట్ ద్వారా స్వీకరిస్తారన్నారు. కళాశాలలో నాణ్యమైన విద్య, ఉచిత పుస్తకాలు, ఉచిత భోజనం, ఉచిత వైద్య చికిత్సలు, ఇతర నివాస సౌకర్యాలు కల్పిస్తున్నట్టు ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ సౌకర్యాలను వినియోగించుకుని విద్యార్థులు తమ భవిష్యత్తును ఉజ్వలంగా మార్చుకోవాలని ప్రిన్సిపాల్ ఆకాంక్షించారు. వివరాల కోసం 8686709950 / 8247058451 నెంబర్లను సంప్రదించాలన్నారు.



సిండికేట్‌గా మారిన దళారులపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-సదాశివపేట

దళారులు సిండికేట్‌గా మారి పత్తి ధరను అమాంతం తగ్గిస్తున్నారని.. సిండకేట్‌గా మారిన వారందరిపై చర్యలు తీసుకోవాలని సీపీఐ ఆధ్వర్యంలో డిప్యూటీ తహసీల్దార్‌కు బుధవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాజుద్దీన్ మాట్లాడుతూ.. పత్తి దళారులందరూ సిండికేట్‌గా మారి ధరను తగ్గిస్తున్నారన్నారు. రూ.9వేలు ఉన్న ధరను పత్తి రంగు మారిందని నెపంతో రూ.7000కు కుదించారన్నారు.దీ ధరకు విక్రయిస్తే రైతు లకు పెట్టుబడి డబ్బులు కూడా వచ్చే పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వమే రూ.15 వేల మద్దతు ధర కేటాయించి కొనుగోలు చేయాలన్నారు. సీపీఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు షఫీ, మండల కార్యదర్శి శంకరప్ప, రాములు, సయ్యద్ అజుద్దీన్ పాల్గొన్నారు.



మామిడ్గిలో సీసీరోడ్డు ప్రారంభం

నవతెలంగాణ-న్యాల్‌కల్

కొన్నేండ్లుగా రోడ్లు సరిగ్గా లేకపోవడంతో మామిడ్గి గ్రామ ప్రజలు పడుతున్న ఇబ్బందులను సర్పంచ్ చంద్రప్ప ప్రత్యేక చొరవతో తొలగించారు. అందులో భాగంగా రూ.20లక్షల ఎస్డీపీ నిధులతో వేసిన 400 మీటర్ల సీసీ అభివృద్ధి పనులను టెంకాయ కొట్టి బుధవారం ప్రారంభించారు. ప్రజలు సహకరిస్తే మరింత అభివృద్ధి చేసేందుకు శాయ శక్తుల కృషి చేస్తానన్నారు. ఉపసర్పంచ్ శరణయ్య స్వామి, బీఆర్ఎస్ నాయకులు తుక్కారెడ్డి, మాణిక్ రెడ్డి, వార్డ్‌మెంబర్ ఉన్నారు.

వృద్ధురాలు అదృశ్యం

నవతెలంగాణ-సంగారెడ్డి



సంగారెడ్డి పోతిరెడ్డిపల్లికి చెందిన అల్లం దుర్గమ్మ (70) అనే వృద్ధురాలు ఈనెల 2న ఇంటినుంచి బయటికి వెళ్లి.. తిరిగి రాలేదు. బాధితురాలి కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. అల్లం దుర్గమ్మకు మానసిక స్థితి సరిగ్గా లేదని ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. ఈనెల 2న ఓ ఇంటికి వెళ్లొస్తానని చెప్పి ఇంట్లోనుంచి వెళ్లిందని.. తిరిగి రాలేదన్నారు. దీంతో ఈనెల 7న పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామన్నారు. కాగా ఆచూకీ తెలిపిన వారికి రూ.10000 బహుమతిగా ఇస్తామన్నారు. ఎవరికైనా కనిపిస్తే 9951515545, 8309188470 నెంబర్లకు సమాచారం తెలియజేయాలన్నారు.

అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి

నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై ప్రత్యేక దృష్టి సారించి, లక్ష్యాల సాధనకు అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి డీఎల్‌పీఓలు, ఎంపీవోలు, ఎంపీడీవోలు, ఏపీవోలు, పంచాయతీ సెక్రటరీలు, ఫీల్డ్ అసిస్టెంట్లు, తదితరులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించి పన్ను వసూళ్లు, ఈజీఎస్ లేబర్ మొబలైజేషన్, మొబైల్ యాప్ అటెండెన్స్, పౌర సేవల ఆన్లైన్, క్రీడా ప్రాంగణాలు, వైకుంఠ రథాలు,బాడీ ఫ్రీజర్లు, తడిచే పొడి చెత్త సేకరణ, సోషల్ ఆడిట్ పేరాల నివేదిక, నర్సరీలు, ప్లాంటేషన్ ప్రణాళిక తదితర అంశాలపై కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అన్ని గ్రామ పంచాయతీలలో వంద శాతం పన్ను వసూలు పూర్తి కావాలని పంచాయతీ సెక్రెటరీలకు ఆదేశించారు. లో పెర్ఫార్మెన్స్ ఉన్న ఎంపీఓలకు, పంచాయతీ కార్యదర్శులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని డీపీఓకు ఆదేశించారు. అదేవిధంగా సంబంధిత డీఎల్పీఓలను సంజాయిషీ కోరాలని సూచించారు. పారిశుధ్య నిర్వహణ నిరంతరం సక్రమంగా జరగాలన్నారు. గ్రామ పంచాయతీ నుండి అందిస్తున్న పౌర సేవలపై పంచాయితీ కార్యదర్శులకు పూర్తి అవగాహన ఉండాలన్నారు. డెత్, బర్త్



తదితర సర్టిఫికెట్ల జారీ ప్రాపర్గా నిర్దీత సమయంలో గా ఆన్లైన్లో అప్లోడ్ చేసి సంబంధితలకు అందజేయాలన్నారు. తడి పొడి చెత్త సేకరణ, సెగ్రి గేషన్ జరగాలని, చెత్త అమ్మకంతో గ్రామ పంచాయతీలకు ఆదాయం సమకూరాలని తెలిపారు. ప్రతి శుక్రవారం వాటరింగ్ డే విధిగా జరగాలని స్పష్టం చేశారు. స్మశానవాటికలు, వైకుంఠ రథాలు వినియోగంలోకి తీసుకురావాలన్నారు. ప్రతి క్లస్టర్ లో వైకుంఠ రథం, బాడీ ఫ్రీజర్ అందుబాటులో ఉంచాలని ఎంపీ ఓలు పంచాయతీ సెక్రెటరీలకు సూచించారు. ఈజీఎస్ లేబర్ మొబలైజేషన్ జరగాలని, లేబర్ పేమెంట్ ప్రాపర్ గా జనరెట్ చేసి లేబర్‌కు పే స్లిప్స్ ఇవ్వాలని సూచించారు. ఎఫ్‌టిఓలు ఎప్పటికప్పుడు జనరేట్ చేయాలన్నారు. ఆక్టివ్ లేబర్‌లో 50 శాతం కన్నా తక్కువ లేబర్ మొబ లైజేషన్ ఉన్నట్లయితే ఆయా పంచాయతీ కార్యదర్శి, ఫీల్డ్ అసిస్టెంట్లపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉపాధి హామీలో చేపట్టనున్న పనులకు సంబంధించి అవసరమైన పనులను గుర్తించాలన్నారు. ఎంపీడీవోలు, ఎంపీఓలు పూర్తి కోఆర్డినేషన్ తో పనిచేయాలన్నారు. ఈజీఎస్ జాబ్ కార్డ్స్‌కు ఆధార్ సీడింగ్ జరగాలని తెలిపారు. సోషల్ ఆడిట్ పేరాలకు సంబంధించి యాక్షన్ టేకెన్ రిపోర్టుల రికార్డులను నిర్వహించాలని సూచించారు. నర్సరీలు వందశాతం పూర్తి కావాలన్నారు. రానున్న హరిత హారానికి సంబంధించి లక్ష్యం మేరకు ప్లానింగ్ చేసుకోవాలని సూచించారు. తెలంగాణ క్రీడా ప్రాంగణాలు అన్ని కాంపోనెంట్స్‌తో పూర్తి చేసి అందుబాటులోకి వచ్చేలా చర్యలు చేపట్టాలన్నారు. కంటి వెలుగుకు సంబంధించి ఆయా గ్రామ కార్యదర్శి తమ గ్రామంలో నిర్వహించు క్యాంపు తేదీలను టామ్ టామ్ ద్వారా తెలియచేయాలని, ఇంటింటికి వెళ్లి కరపత్రం, ఆహ్వాన పత్రిక అందజేయాలన్నారు. ఈ టెలి కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ రాజర్షి షా, జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్, డిఆర్‌డిఓ శ్రీనివాస రావు, ఏపీడీలు, డిఎల్పిఓలు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా నాయకులను ఖమ్మంలో సన్మానించిన వ్యాపారవేత్త

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ ప్రాంతం నుంచి ఖమ్మంలో స్థిరపడ్డ ప్రముఖ వ్యాపారవేత్త సంగారెడ్డి జిల్లా నాయకులను బుధవారం ఘనంగా సన్మానించారు. ఖమ్మంలో బీఆర్ఎస్ తొలి బహిరంగ సభకు పురస్కరించుకొని ఖమ్మం పట్టణానికి విచ్చేసిన మెదక్ జిల్లా ప్రజా ప్రతినిధులు, పార్లమెంట్ సభ్యులు బి.బి పాటిల్, మాజీ డిప్యూటీ స్పీకర్, ప్రస్తుత మెదక్ శాసన సభ్యురాలు పద్మాదేవేందర్ రెడ్డి, జహీరాబాద్ శాసన సభ్యులు మాణిక్‌రావు, నారాయణఖేడ్ శాసనసభ్యులు భూపాల్ రెడ్డి, జహీరాబాద్ నాయకులను ఖమ్మం ప్రముఖ వ్యాపారవేత్త గుర్రం వనజ సతీష్ గుప్త(జీవీ మాల్స్) తన స్వగృహానికి ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి నామరవి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ-గుమ్మడిదల

గుమ్మడిదల మండలం కానుకుంట గ్రామానికి చెందిన బేకు బాల పోచమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. బీఆర్ఎస్ గ్రామ నాయకుల ద్వారా ఈ విషయాన్ని తెలుసుకున్న పటాన్చెరువు శాసనసభ్యులు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.. మృతురాలి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. తన సోదరుడు గూడెం మధుసుదన్ రెడ్డి ద్వారా రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు. మండల వైస్ ఎంపీపీ నక్క మంజుల వెంకటేష్ గౌడ్, బీఆర్ఎస్ నాయకులు కుమ్మరి వెంకటేష్, పార్టీ గ్రామాధ్యక్షులు రాళ్ళబండి ముద్రిక చారి, ఉపాధ్యక్షులు జంగిటి మల్లేష్, పార్టీ ప్రధాన కార్యదర్శి తుడుము కాంతారావు, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు పుట్టనాగులు, పార్టీ సీనియర్ నాయకులు కృతం బాల్‌రెడ్డి, మహమ్మద్ హర్షద్, బేకు అశోక్, ప్రసాద్, శేఖర్ పద్మా రెడ్డి, పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచే కంటి వెలుగు

రెండో విడతకు ఏర్పాట్లు పూర్తి

- మండలంలో 49933 ఆరోగ్య జనాభా కోసం 33 క్యాంపులు ఏర్పాటు

నవతెలంగాణ-ఝరాసంగం

కంటి వెలుగు కార్యక్రమానికి రాష్ట్రంలో అనూహ్య స్పందన రావడంతో మరోసారి రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ప్రభుత్వం కార్యచరణ మొదలుపెట్టింది. జిల్లా, మండల స్థాయి అధికారులతో పలు మార్లు రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు సమక్షంలో సమన్వయ సమావేశాలు నిర్వహించిన విషయం తెలిసిందే. మండలంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం నేటి నుంచి ప్రారంభం కానుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెడుతున్న ఈ కార్యక్రమ నిర్వాహణకు ప్రాథమిక ఆరోగ్య వైద్య శాఖ యంత్రాంగం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. బుధవారం సీఎం కేసీఆర్ రెండో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఖమ్మం జిల్లాలో ప్రారంభించగా.. నేటి నుండి మండల వ్యాప్తంగా రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆరోగ్యశాఖ అధికారులు నిర్వహించనున్నారు. ఝరాసంగం మండలంలోని 33 గ్రామ పంచాయతీల్లో ఆరోగ్య జనాభా 49,933 మంది ఉన్నారు. ఇందుకోసం మొత్తం రెండు బృందాల క్యాంపులను ఏర్పాటు చేస్తున్నారు. ఈ కంటి వెలుగు శిబిరాలు ఉదయం 9 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం 100 రోజుల పాటు నిర్వహించనున్నట్లు అధికారులు చెబుతున్నారు.



(ఫైల్)

ప్రజా ప్రతినిధులు, అధికారుల చొరవ తప్పనిసరి..

మండల పరిధిలోని 33 గ్రామ పంచాయతీలలో రెండు క్యాంపులను ఏర్పాటు చేశారు. ఒక్కో బృందంలో ఒక మెడికల్ ఆఫీసర్, ఒక పారామెడికల్ ఆప్తల్మిక్ ఆఫీసర్, ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్ తో పాటు ఇద్దరు ఏఎన్ఎంలు ముగ్గురు ఆశలు అవన్నీ సూపర్వైజర్ తప్పనిసరిగా పాల్గొంటారు. వీరితోపాటు పంచాయతీ సెక్రటరీలు, సర్పంచులు, ఎంపీటీసీలు క్యాంపులలో పాల్గొననున్నారు. ఒక్కో బృందానికి రోజుకు ఒక వెయ్యి రూపాయలను మౌలిక సదుపాయాల కోసం అందజే యనుండగా సంబంధిత నిధులతో టేబుల్స్, కుర్చీలు, షామియాన తాగునటువంటి సౌకర్యాలకు ఖర్చు చేయనున్నారు. గ్రామ పంచాయతీలలో కార్యదర్శితో పాటు, ఏఎన్ఎం, ఆశ, ఏడబ్ల్యూటీ వివోఏలు, ఆర్పీలు ప్రజలను కంటి వెలుగుపై చైతన్యం చేస్తూ ఏ సమయానికి ఏ ప్రాంతంలో హాజరుకావాలలే విషయాలపై అవగాహన కల్పించనునట్లు వైద్యాధికారులు పేర్కొన్నారు.

సద్వినియోగం చేసుకోవాలి



18 ఏండ్లు పైబడిన వారందరూ కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి. మండలంలో రెండు బృందాలతో 33 గ్రామాలలో కంటి పరీక్షలు నిర్వహించనున్నాం. శిబిరాల నిర్వహణకు సంబంధించి ఇప్పటికే అన్ని ఏర్పాట్లు పూర్తి చేశాం. ఐదు రకాల రీడింగ్ గ్లాసెస్ అనేవి అందుబాటులో ఉన్నాయి. మూడు రకాల హై డ్రాప్స్, అంతేకాకుండా టాబ్లెట్స్ అందుబా టులో ఉన్నాయి. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి. కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు ప్రజాప్రతినిధులు సహకరించాలి.

- సంధ్య, మండల ప్రాథమిక ఆరోగ్య వైద్యాధికారిణి

హాత్ సే హాత్ జోడో యాత్ర దిగ్విజయం చేయాలి



నవతెలంగాణ-జహీరాబాద్

హాత్ సే హాత్ జోడో యాత్రను దిగ్విజయం చేసేందుకు ప్రతీ కార్యకర్త కృషి చేయాలని మాజీమంత్రి డాక్టర్ జె గీతారెడ్డి అన్నారు. బుధవారం జహీరాబాద్ పట్టణంలోని ఆమె నివాసం వద్ద ఏర్పాటుచేసిన నియోజకవర్గ కార్యకర్తల సమావేశానికి అధ్యక్షత వహించి మాట్లాడారు. ఈనెల 26 నుండి ప్రారంభమయ్యే హాత్ సే హాత్ జోడోయాత్రకు ఏఐసిసి పిసిసి నుండి వచ్చిన నిబంధనలను కార్యకర్తలకు తెలియజేశారు. నేడు దేశంలో రాష్ట్రంలో పాలనలో ఉన్న బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాలు పూర్తిస్థాయిలో అవినీతిలో పూడుకపోయాయని ఆరోపించారు. వారి అవినీతి కారణంగా నేడు ప్రజలు అనేక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. ఆయా ప్రభుత్వాల అవినీతిని, ఎన్నికల్లో వారిచ్చిన హామీలను అమలు పర్చడంలో విఫలమవడాన్ని బూత్ స్థాయి నుంచి మొదలుకొని ఇంటింటికి వెళ్లి.. ప్రతీ ఇక్కరికీ తెలియ పరుస్తామన్నారు. ఇందుకు పిసిసి, ఏఐసీసీ నుంచి వచ్చి కరపత్రాలను కూడా ప్రజలకు చేరవేసి చైతన్య పరుసామన్నారు. తెలంగాణ పేరుతో రెండు సార్లు అధికారంలోకి వచ్చినటువంటి ముఖ్యమంత్రి చివరికి తెలంగాణ పేరుని తీసేసి బీఆర్ఎస్‌గా నామకరణం చేసుకొని ప్రజలను మభ్య పెట్టేందుకు చూస్తున్నారన్నారు. జహీరాబాద్ నియోజకవర్గాన్ని విభజించామని.. మొదటి బ్లాక్‌లో కోహిర్, మొగుడంపల్లి, జహీరాబాద్ మండలాలతో పాటు జహీరాబాద్ పట్టణాన్ని కూడా పొందుపర్చామన్నారు. ఈ బ్లాక్‌కు మహమ్మద్ అర్షద్ అధ్యక్షత వహిస్తున్నారన్నారు. రెండో బ్లాక్‌లో న్యాల్కల్, ఝరాసంగం మండలాలను ఉన్నాయన్నారు. రెండు నెలల పాటు ఈ కార్యక్రమం కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని దివిజయం చేసేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. త్వరలోనే రాష్ట్రానికి ప్రియాంక గాంధీ రాబోతున్నారు. తెలంగాణలో కూడా మహిళా మార్చ్ నిర్వహించనున్నామన్నారు. ఈ కార్యక్రమానికి అబ్జర్వర్‌గా బుర్లు కిషన్ను నియమించినట్లు తెలిపారు. పార్టీ మండల అధ్యక్షులు నరసింహారెడ్డి, పట్టణ అధ్యక్షులు నర్సింలు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హర్షత్ పటేల్, వివిధ మండలాల ఎంపీపీలు దేవదాస్, మాధవి ,జడ్పిటిసి నాగిశెట్టి రాథోడ్ లతోపాటు ముఖ్య నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సర్పంచులు, ఎంపీటీసీలు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

దొంగతనానికి గురైన రూ.1.50లక్షల రికవరీ

- డబ్బులు డ్రా చేసుకుని వస్తుండగా ఎత్తుకెళ్లిన నిందితుడు
- మరోమారు దొంగతనానికి ప్రయత్నిస్తుండగా పట్టుకున్న పోలీసులు

నవతెలంగాణ-సంగారెడ్డి



బ్యాంకు నుంచి డబ్బులు డ్రా చేసుకుని వస్తుండగా వాటిని ఎత్తుకెళ్లిన దొంగను పట్టుకుని నగదు మొత్తాన్ని పోలీ సులు రికవరీ చేశారు. నిందితుడిని రిమాండ్‌కు తరలిం చా రు. ఇందుక సంబంధించిన వివరాలను డీఎస్పీ రవీందర్‌డ్డి బుధవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం..

ఈనెల 10న కొన్యాల రాములు అనే వ్యక్తి సంగారెడ్డి ఎస్బిఐ మెయిన్ బ్రాంచ్ నుంచి రూ.1,50,000 డబ్బులు డ్రా చేసుకుని తన భార్యతో తిరుగు ప్రయాణమయ్యాడు. ఈ క్రమంలో పోతిరెడ్డి పల్లి సమీపంలో రోడ్డు పక్కన తన మోటార్ సైకిల్ ఆపి కూరగాయల కోసం వెళ్తుండగా.. గుర్తు తెలియని వ్యక్తి మోటార్ సైకిల్ పై వచ్చి రాములు దగ్గర ఉన్న డబ్బుల సంచిని ఎత్తుకెళ్లాడు. దీంతో సంగారెడ్డి రూరల్ పోలీస్ స్టేషన్‌లో రాము లు ఫిర్యాదు చేశారు. పోలీస్‌లు ఈ కేసును ప్రతిష్టాత్మకంగా తీసుకుని సీసీ కెమెరాల ద్వార నిఘా ఉంచారు. అయితే ఈనెల 17న సార సంతోష్ కుమార్ అనే వ్యక్తి సంగారెడ్డి మెయిన్ బ్రాంచ్ ఎస్బిఐ వద్ద అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకుని విచారించారు. దీంతో అతను నేరం చేసినట్టు ఒప్పుకున్నాడన్నారు. కాగా అతడు ఖాదీరాబాద్ పాఠశాలలో విధులు నిర్వర్తిస్తున్నప్పుడు తోటి మహిళా ఉద్యోగుల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించడంతో పాఠశాల యాజమాన్యం అతన్ని సస్పెండ్ చేసినట్టు విచారణలో తేలింది. దీంతో చెడు అలవాట్లకి బానిసై ఇటు వంటి దొంగతనాలు చేస్తున్నాడు. ఖాళీ చెక్కులు పట్టుకుని బ్యాంక్‌లో తిరుగుతూ.. ఎవరు డబ్బులు డ్రా చేస్తారు అని గమనించి నేరాలకు పాల్పడుతున్నట్టు చెప్పారు. చోరీ చేసిన రూ.1,50,000 రికవరీ చేసి నిందితున్ని రిమాండ్‌కు తరలించినట్టు డీఎస్పీ తెలిపారు.

విద్యార్థుల సౌకర్యార్థం అదనపు బస్సులు నడపాలి

నవతెలంగాణ-జహీరాబాద్

వివిధ గ్రామాల నుంచి కళాశాలలకు, పాఠశాలలకు వెళ్తున్న విద్యార్థుల సౌకర్యార్థం ఆయా దారుల్లో అదనపు బస్సులను నడపాలని ఎస్ఎఫ్ఐ ఏరియా కార్యదర్శి రాజేష్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ఆర్టీసీ డిఎంకు వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మనేర్పల్లి, బిలాల్పూర్ కవెలి, చింతల్ ఘట్, డిగ్వల్, పర్గెల్లి, రంజోల్ రూట్లో విద్యార్థుల సౌకర్యార్థం బస్‌లు నడపాలన్నారు. ప్రస్తుతం ఉన్న బస్‌లు సరిపోక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. నేటినుంచి పరీక్షలు ఉండడంతో విద్యార్థులు సతమతమవుతారని.. వారికోసం ప్రత్యేక బస్సులు నడపాలన్నారు. గతంలో మనియార్పల్లికి మూడు బస్సులు నడిచేవని.. ప్రస్తుతం ఒకటే బస్సు



నడుస్తున్నదన్నారు. కావున ఈ రూట్‌లో రెండు బస్సులు అదనంగా నడపాలన్నారు.ఏరియా నాయకులు చంద్రవర్ధన్, రాఘవేంద్ర, మల్లేష్, దుర్గాప్రసాద్, శివకుమార్, అతీక్ పాష, సాయి, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

క్రీడలకు కేంద్రంగా మైత్రి క్రీడా మైదానం



నవతెలంగాణ-పటాన్‌చెరు

దశాబ్దాల చరిత్ర గలిగిన మైత్రి క్రీడా మైదానాన్ని క్రీడలకు కేంద్రంగా తీర్చిదిద్దుతున్నామని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. పటాన్‌చెరు పట్టణంలోని మైత్రి క్రికెట్ క్లబ్ ఆధ్వర్యంలో మైత్రి క్రీడా మైదానంలో ఏర్పాటు చేసిన 33వ మైత్రి గోల్డ్ కప్ క్రికెట్ టోర్నమెంట్‌ను బుధవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఏడు కోట్ల 50 లక్షల రూపాయలతో మైత్రి క్రీడా మైదానాన్ని అత్యాధునిక వసతులతో ఆధునికరించామన్నారు. ఏడాది పొడవునా క్రీడలు నిర్వహించేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. త్వరలోనే మైత్రి క్రికెట్ క్లబ్ తరపున హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ద్వారా నిర్వహించే పోటీల్లో పాల్గొనేలా కృషి చేస్తున్నామన్నారు. నియోజకవర్గంలో క్రీడల అభివృద్ధికి ఐదు ఎకరాల విస్తీర్ణంలో మూడు మినీ స్టేడియాల నిర్మాణ పనులు చేస్తున్నామని తెలిపారు. గ్రామీణ స్థాయిలో క్రీడాకారుల అభివృద్ధికి అన్ని విధాల అండగా ఉంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, వెంకట్ రెడ్డి, క్లబ్ కమిటీ ప్రతినిధులు, పుర పెద్దలు. క్రీడాకారులు పాల్గొన్నారు.

ఖమ్మం సభకు తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

నవతెలంగాణ-పటాన్‌చెరు

దేశ రాజకీయ వ్యవస్థలో గుణాత్మక మార్పులు తీసుకురాడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి కేసీఆర్ భారత రాష్ట్ర సమితిని ప్రారంభించారని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన ఖమ్మంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ భారీ బహిరంగ సభకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నుంచి ఎమ్మెల్యే నేతృత్వంలో ఆ పార్టీ కార్యకర్తలు తరలి వెళ్లారు. జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, బీఆర్ఎస్ నాయకులు వెంకట్ రెడ్డి, దశరథ్ రెడ్డి, వెంకటేష్ గౌడ్, అంజయ్య యాదవ్, మాణిక్ రెడ్డి, నరసింహ, రాజేష్, కృష్ణకాంత్, తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ : ఖమ్మంలో బీఆర్ఎస్ బుధవారం చేపట్టిన భారీ బహిరంగ సభకు జహీరాబాద్ నియోజకవర్గం నుంచి కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. ఎంపీ బీబీ పాటిల్, ఎమ్మెల్యే మాణిక్యరావు, డీసీఎంఎస్ చైర్మన్ శివకు



మార్, మాజీ ఎమ్మెల్సీ తనయుడు మహమ్మద్ తనివిర్‌లు బాధ్యతగా ఒక్కొక్క మండలం నుంచి కార్యకర్తలను భారీ సంఖ్యలో తరలించారు.

కోహిర్ : మంత్రి హరీశ్‌రావు, శాసనసభ్యులు మాణిక్‌రావు ఆదేశాల మేరకు బీఆర్ఎస్ నాయకులు, మండలాధ్యక్షులు కే నర్సింలు, ఆలయ కమిటీ చైర్మన్ రాజు, స్వామి ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు భారీగా ఖమ్మం సభకు బయల్దేరి వెళ్లారు.




సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు తరలివెళ్లారు.

సదాశివపేట : బీఆర్ఎస్ బహిరంగ సభకు మండలం నుంచి 10 కార్లల్లో 56 మంది పార్టీ శ్రేణులు బయలుదేరి వెళ్లారు. మండల అధ్యక్షులు పెద్దగొల్ల ఆంజనేయులు, సొసైటీ చైర్మన్ రత్నాకర్ రెడ్డి, మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు మునిగే నవీన్, ఎంపీటీసీలు సునీతా సుధాకర్, సంతోష్‌గౌడ్, సర్పంచ్‌లు యేసయ్య, శ్రీహరి, సలావొద్దీన్, నరేష్





గౌడ్, శేఖర్‌కుమార్, కృష్ణ, లక్ష్మారెడ్డి, కుందేనరాజు, నాయకులు తరలి వెళ్లారు.



నల్ల పోచమ్మ జాతర ఉత్సవాల్లో పాల్గొన్న బండారి గంగాధర్

నవతెలంగాణ-నర్సాపూర్



నర్సాపూర్ పట్టణంలోని శ్రీ శీతల మాత నల్ల పోచమ్మ దేవాలయ ఏడో వార్షికోత్సవంలో భాగంగా నిర్వహిస్తున్న జాతర ఉత్సవాల్లో బుధవారం శివంపేట మండల పరిధిలోని పిల్లుట్ల గ్రామానికి చెందిన సేవ రత్న అవార్డు గ్రహీత , శివంపేట టీఆర్ఎస్ మండల పార్టీ కోశాధికారి బండారి గంగాధర్ హాజరై నల్ల పోచమ్మకు ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ నిర్వాహకులు గంగాధర్‌ను శాలువా కప్పి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో బండారి గంగాధర్, అభిమానులు నందు, కిషన్, ఆంజనేయులు, సతీష్, శంకర్, సంతోష, మహేష్, తదితరులు పాల్గొన్నారు



చికెన్ ధరలు (కే.జీ)

ఫాంరేటు	- రూ.117
రిటైల్	- రూ. 139
విత్‌స్కిన్	- రూ. 202
స్కిన్‌లెస్	- రూ. 229

భారీగా తరలి వెళ్లిన బీఆర్ఎస్ శ్రేణులు



నవతెలంగాణ-సంగారెడ్డి

ఖమ్మంలో నిర్వహించిన భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ సభకు రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మన్ చింతా ప్రభాకర్ ఆధ్వర్యంలో బుధవారం సంగారెడ్డి నుంచి భారీ సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ దేశంలోనే ఆదర్శవంతమైన పాలన అందిస్తున్న ప్రభుత్వం కేసీఆర్ ప్రభుత్వమన్నారు. ఖమ్మం సభకు తరలివెళ్లిన వారిలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్ పర్సన్ బొంగుల విజయలక్ష్మి రవి, కౌన్సిలర్లు అశ్విన్ కుమార్, బి.శ్రీకాంత్, విష్ణు, షేక్ సాబేర్, టీఆర్ఎస్ నాయకులు మనోహర్ గౌడ్, నాగరాజుగౌడ్, కొండల్ రెడ్డి, ప్రభు గౌడ్, భాస్కర్ రెడ్డి, వెంకటేశ్వర్లు, నర్సింలు, చక్రపాణి పాల్గొన్నారు.

ఎంపీడీవోగా బాధ్యతలు చేపట్టిన వెంకటలక్ష్మి



నవతెలంగాణ-వెల్దుర్తి

వెల్దుర్తి మండలంలో గత కొన్ని సంవత్సరాలుగా ఎంపీడీవోగా విధులు నిర్వహించిన జగదీశ్వర చారి పాపన్నపేట మండలానికి డిప్యూటేషన్‌పై వెళ్లారు. బుధవారం వెల్దుర్తి ఎంపీడీవోగా వెంకట లక్ష్మమ్మ నిజాంపేట నుంచి వెల్దుర్తికి డిప్యూటేషన్‌పై వచ్చారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ వెంకటలక్ష్మి మాట్లాడుతూ మండల ప్రజలు, అధికారులు, ప్రజాప్రతినిధులు విధి నిర్వహణలో చెదోడు వాదోడుగా ఉండాలన్నారు

ఎంపీడీవోగా గణేష్ రెడ్డి బాధ్యతల స్వీకరణ



నవతెలంగాణ-కొల్చారం

కొల్చారం మండల ఎంపీడీవోగా గణేష్ రెడ్డి బుధవారం బాధ్యతలు చేపట్టారు. ఇంతకు ముందు ఎంపీడీవోగా ఉన్న ప్రవీణ్ కుమార్ చిన్న శంకరంపేటకు బదిలీపై వెళ్ళారు. గతంలో గణేష్ రెడ్డి ఇదే మండలంలో ఎంపీడీవో కార్యాలయ సూపరింటెండెంట్‌గా పనిచేశారు.

మిన్పూర్‌లో ట్రాక్టర్ దగ్ధం



నవతెలంగాణ-పాపన్నపేట

అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు ట్రాక్టర్‌ను దగ్ధం చేసిన ఘటన పాపన్నపేట మండల పరిధిలోని మిన్పూర్ గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ విజయ్ కుమార్ కథనం ప్రకారం మిన్‌పూర్ గ్రామానికి చెందిన రఘుపతి రాజు దమ్ము చక్రాలతో ఉన్న తన ట్రాక్టర్‌ను గ్రామ శివారులోని ఓ పొలంలో మంగళవారం రాత్రి నిలిపి ఉంచాడన్నారు. ఈ క్రమంలో అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని వ్యక్తులు ట్రాక్టర్ డీజిల్ ట్యాంకు మూత తెరిచి ట్రాక్టర్‌పై గడ్డివేసి నిప్పంటించారన్నారు. తెల్లవారు జామున అటుగా వెళ్లినవారు గమనించి కుటుంబీకులకు సమాచారం అందించారని వెల్లడించారు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పేర్కొన్నారు.

పద్మశాలి క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-చిన్నశంకరంపేట

పద్మశాలి సంఘం క్యాలెండర్‌ను బుధవారం మెదక్ జిల్లా పద్మశాలి సంఘం అధ్యక్షులు మేకల జయరాములు ఆవిష్కరించారు. బుధవారం మండల కేంద్రంలో శ్రీ సోమేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో చిన్న శంకరంపేట పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో సంఘ సభ్యులతో కలిసి ఆయన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం మండల అధ్యక్షులు తలకొక్కుల శ్రీనివాస్, గౌరవ అధ్యక్షులు డాక్టర్ సి సత్యనారాయణ, పట్టణ అధ్యక్షులు ఎర్రగంటి కిష్టయ్య. పట్టణ కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

ఎస్‌జీటీయూ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-చిన్న శంకరంపేట

సెకండరీ గ్రేడ్ టీచర్స్ యూనియన్ చిన్న శంకరంపేట మండల శాఖ ఆధ్వర్యంలో నూతన సంవత్సర క్యాలెండర్ బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్టీయూ మండల శాఖ అధ్యక్షులు కే నర్సింలు మాట్లాడుతూ 317 జీవో బాధితులైన ఉపాధ్యాయులకు సొంత జిల్లాలకు వెళ్లే విధంగా న్యాయం చేయాలని పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి డి శ్రీనివాస్, ఉపాధ్యాయులు శివ, కోశాధికారి బి ప్రవీణ్ కుమార్, లక్ష్మి, బాలమణి, గోపాల్, రవి, నరేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

జూదరుల అరెస్టు



నవతెలంగాణ-నిజాంపేట

మండల పరిధిలోని నందగోకుల గ్రామంలో బుధవారం జూతం ఆడుతున్న వారిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. గ్రామానికి చెందిన యువకులు మూడు ముక్కలాట ఆడుతున్నారనే సమాచారం మేరకు నిజాంపేట ఎస్సై శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బం జూదం ఆడుతున్న ఐదుగురిని పట్టుకోవడం జరిగింది. జూదం ఆడుతున్న వారి నుంచి రూ. 11,210ల నగదు సీజ్ చేయడం జరిగిందని ఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు

రేషన్ బియ్యం పట్టి వేత

నవతెలంగాణ-నర్సాపూర్

నర్సాపూర్ మండల పరిధిలోని కాగజ్ మద్దూర్ గ్రామంలో ఉన్న ఓ రైస్ మిల్‌పై బుధవారం విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులు చేశారు. ఈ దాడుల్లో 100 క్వింటాళ్ల రేషన్ బియ్యం, రెండు ఆటోలు పట్టుబడ్డాయి . పట్టుబడిన రేషన్ బియ్యాన్ని నర్సాపూర్‌లోని పౌరసరఫరాల గిడ్డంగికి తరలించారు. ఆటోలను స్థానిక పోలీస్ స్టేషన్ కు తరలించారు. ఈ దాడుల్లో విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐలు రామ్ రెడ్డి, సతీష్ రెడ్డి, సివిల్ సప్లై డిప్యూటీ తహసీల్దార్ సాజిద్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

248వ రోజుకు చేరిన నిరుపేదల ధర్నా

- పొజిషన్ కోసం ఎదురు చూస్తున్న లబ్ధిదారులు
- వాడకంలేక పోవడంతో శిధిలావస్థకు డబుల్ ఇండ్లు

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

మనోహరాబాద్ మండల కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం నిరుపేదల కోసం నిర్మించిన డబుల్ బెడ్‌రూంల పంపిణీలో నిరుపేదలకు అన్యాయం చేసి ధనికులకు పంపిణీ చేశారనే డిమాండ్‌తో పేద ప్రజలు చేపట్టిన ధర్నా 248వ రోజుకు చేరుకుంది. మండల కేంద్రంలో ప్రభుత్వం నిరుపేదల కోసం 72 ఇండ్లను మంజూరు చేసి నిర్మించింది. అనంతరం పేదలకు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టింది. కానీ మండల కేంద్రంలో రోడ్డు విస్తరణ సమయంలో నివాసంతో పాటు జీవనోపాదినిచ్చే వ్యాపార సముదాయాలను సైతం బాదితులు కోల్పోయారు. దాంతో అధికారులు రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పతున్న వారికి ప్రభుత్వం నిర్మిస్తున్న డబుల్ ఇండ్లలో ప్రాధాన్యతను కల్పించి వారికి కూడా ఇండ్లను మంజూరు చేస్తామని హమీ ఇచ్చారు. దాంతో పంపిణీ సమయంలో వారి కోసం 40 ఇండ్లను కేటాయించి మిగిలిన 32 ఇండ్లను నిరుపేదలకు కేటాయించి డ్రా పద్ధతిలో ప్రజల సమక్ష్యంలో పంపిణీ చేపట్టారు. దాంతో పంపిణీలో పేదలకు అన్యాయం జరిగిందని, తమకు కేటాయించిన ఇండ్లలో ధనికులకు ఎలా పంపిణీ చేస్తారంటూ తమకు న్యాయం చేయాలంటూ రోడ్డుకెక్కారు. గత 248 రోజులుగా డబుల్ బెడ్‌రూం ఇండ్ల కోసం నిరుపేదలు ధర్నా చేపడుతూనే ఉన్నారు. దాంతో ఇండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిలిపేశారు. దాంతో రోడ్డు విస్తరణలో ఇండ్లు కోల్పోయి, జీవనోపాదినిచ్చే వ్యాపార సముదాయాలను సైతం కోల్పోయిన బాధితులు ఇండ్లను పంపిణీ చేశారు. కానీ ఇప్పటి వరకు తమకు అప్పగించలేదంటూ వాపోతున్నారు. మరో వైపు నిరుపేదలు చేపడుతున్న ధర్నాపై అధికారులు కానీ నాయకులు కాని స్పందించకపోవడంతో పేద ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. మరో వైపు



నిర్మాణం పూర్తయి నివాసాలు లేక, వాడకం లేకపోవడంతో డబుల్ ఇండ్లు శిధిలావస్థకు చేరుకుంటున్నాయి. ఇప్పటికైనా నిరుపేదలు చేస్తున్న డిమాండ్‌పై స్పందించి వారికి న్యాయం చేయడంతో పాటు డబుల్ ఇండ్లను వెంటనే పంపిణీ చేసి వారికి న్యాయం చేయాలని బాధితులు, పేదలు కోరుతున్నారు.

నెల్లూరులో కార్డెన్ సెర్చ్ నిర్వహించిన పోలీసులు

- 30 ద్విచక్ర వాహనాల స్వాధీనం
- తూప్రాన్ సీఐ శ్రీధర్

నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధిలో నెల్లూరు గ్రామంలో బుధవారం తూప్రాన్ సీఐ శ్రీధర్, వెల్దుర్తి ఎస్ఐ మధుసూదన్ గౌడ్ ఆధ్వర్యంలో నలుగురు ఎస్సైలు, 30 మంది కానిస్టేబుళ్లతో కలిసి కార్డెన్ సెర్చ్ నిర్వహించారు. సరైన పత్రాలు లేని 30 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా సీఐ శ్రీధర్ మాట్లాడారు వాహన కొనుగోలు దారులందరూ కచ్చితంగా వాహనానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ ఇన్సూరెన్స్ పొల్యూషన్ వంటి అన్ని పత్రాలు కలిగి ఉండాలన్నారు. డ్రైవింగ్ చేసే ప్రతి వ్యక్తి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలన్నారు. ఎవరైనా సరైన పత్రాలు లేని వాహనాలను అమ్మినట్లయితే కొనుగోలు చేయవద్దని సూచించారు. బైక్‌కు సంబంధించిన పత్రాలు లేకుండా అమ్మడానికి వచ్చిన వ్యక్తుల సమాచారాన్ని దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్లో అందించాలని సూచించారు. ఎలాంటి



పత్రాలు లేని బైకులను ఏ వాహనాన్నైనా కొనుగోలు చేయవద్దని సూచించారు. ప్రతి ఇంటికి వెళ్లి ఆధార్ కార్డు, బైకులకు సంబంధించిన పత్రాలను తనిఖీలు నిర్వహించారు. అపరిచిత వ్యక్తులకు బ్యాంకు, ఆధార్ కార్డు నెంబర్లను ఇవ్వవద్దని తూప్రాన్ సీఐ శ్రీధర్ సూచించారు.

ఘనంగా నల్లపోచమ్మకు లక్ష పుష్పార్చన

- శ్రీధర్ గుప్తా ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

నవతెలంగాణ-నర్సాపూర్ : నర్సాపూర్ పట్టణంలో రెండు రోజులపాటు జరుగుతున్న నల్ల పోచమ్మ ఏడవ వార్షికోత్సవ ఉత్సవాల్లో భాగంగా బుధవారం శ్రీ శీతల మాత నల్ల పోచమ్మకు ప్రత్యేక పూజలు లక్ష పుష్పార్చన ఘనంగా నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ నల్ల పోచమ్మ శీతల మాతను నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ మురళి యాదవ్ దర్శించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హాజరైన భక్తులకు తీర్థప్రసాద వితరణ కావించారు. ఈ పూజా కార్యక్రమాలను వేద పండితులు ఆలయ పురోహితులు హరికృష్ణ శర్మ, హరిప్రసాద్ శర్మ బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. అయితే ఈ వారోత్సవాల సందర్భంగా బీఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు పైడి శ్రీధర్ గుప్తా ఆధ్వర్యంలో ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై అన్నదానాన్ని స్వీకరించారు. ఈ వార్షికోత్సవ ఉత్సవాలకు భక్తులు ప్రజలు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారిని దర్శించుకున్నారు.

పదిలో ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలి

- ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

పదవ తరగతిలో విద్యార్థులు మంచిగా చదువుకుని వంద శాతం విద్యార్థులు పదికి పది జీపీఏను సాధించి ఉత్తీర్ణులు కావాలని, అందుకు ఉపాధ్యాయులు శ్రద్ధతీసుకుని ఉత్తీర్ణత శాతాన్ని పెంచేందుకు కృషి చేయాలని మనోహరాబాద్ ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్, కాళ్ళాకల్ ఎంపీటీసీ నత్తి లావణ్య మల్లేష్‌ముదిరాజ్‌లు పేర్కొన్నారు. జిల్లా డీఆర్‌డీవో ఆదేశాలతో మండలంలోని కాళ్ళాకల్, కూచారం, రంగాయిపల్లి, ముప్పిరెడ్డిపల్లి, మనోహరాబాద్, రామియిపల్లి, పర్కిబండ జడ్‌పీ హెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్‌ను ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ పురం నవనీత రవిముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి విద్యార్థులలో చదువుపై ఆసక్తిని పెంచి వారిలో దాగిఉన్న నైపుణ్యాన్ని వెలికితీసి పదవ తరగతిలో మంచి ఉత్తీర్ణత శాతాన్ని పెంచాలనే లక్ష్యంతో సాయంత్రం తరగతులను చేపట్టినట్టు తెలిపారు. అందుకు అనుగుణంగా ప్రతి విద్యార్థి చదువుపై శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. విద్యార్థులకు సాయంత్రం స్నాక్స్ కోసం విద్యార్థికి పది రూపాయల చొప్పున ప్రభుత్వం ఖర్చు చేస్తుందని, పదవ తరగతిలో వందకు వంద శాతం ఉత్తీర్ణతను సాధించి మండలానికి మంచి పేరును తీసుకురావాలని సూచించారు. అందుకు ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల చదువుపై శ్రద్ధ తీసుకుని మంచి విద్యను అందించి ఉత్తీర్ణత శాతాన్ని పెంచే విధంగా కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు ఉదయం నుంచి పాఠశాలకు వచ్చి సాయంత్రం వరకు ఇక్కడే ఉంటారని అందుకుగాను వారికి ఎనర్జీని పెంచాలనే లక్ష్యంతో ప్రభుత్వం సాయంత్రం మంచి స్నాక్స్‌ను



అందిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐకేపి ఏపీఎం పెంటాగౌడ్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, సీసీ కృష్ణవేణి, శోభారాణి, విజయలక్ష్మి, మహిళా సంఘాల సభ్యులు, వీవోఏలు విద్యార్థులు పాల్గొన్నారు.

విగ్రాం రామాగౌడ్ సేవలు చిరస్మరణీయం

కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ-పెద్దశంకరంపేట్

నారాయణఖేడ్ నియోజకవర్గానికి దివంగత ఉమ్మడి రాష్ట్ర గీత పారిశ్రామిక సంస్థ మాజీ చైర్మన్ విగ్రమ్ రామా గౌడ్ అందించిన సేవలు చిరస్మరణీయమని కేంద్ర ఫుడ్ కార్పొరేషన్ డైరెక్టర్ విగ్రాం శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బుధవారం పెద్ద శంకరంపేటలోని ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన ప్రథమ వర్ధంతి సందర్భంగా పలువురు నాయకులు అభిమానులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విగ్రాం రామా గౌడ్ బడుగు బలహీన పేద వర్గాల అభివృద్ధి కోసం ఎంతగానో కృషి చేశారన్నారు. ఈ ప్రాంత ప్రజల్లో ఆయన అందరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. పీసీసీ ఉపాధ్యక్షులు సంజీవరెడ్డి, మెదక్ జిల్లా మాజీ బీజేపీ



అధ్యక్షులు రాంచరణ్, పేట వైస్ ఎంపీపీ లక్ష్మీ రమేష్, మండల బీజేపీ అధ్యక్షులు కోణం విట్టల్, నాయకులు కృష్ణమూర్తి, సాయిలు, దాదిగారి గంగాధర్ , దాచ సంగమేశ్వర్ ఆయా గ్రామాల నుంచి అధిక సంఖ్యలో అభిమానులు తరలివచ్చి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

ఏడుపాయల హుండీ ఆదాయం రూ.47.89 లక్షలు

నవతెలంగాణ-పాపన్నపేట

ప్రసిద్ధి గాంచిన శ్రీఏడుపాయల వన దుర్గామాత ఆలయ హుండీని బుధవారం గోకుల్ షెడ్‌లో లెక్కించినట్లు ఆలయ ఈఓ సారా శ్రీనివాస్, ఆలయ చైర్మన్ ఎస్.బాలాగౌడ్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 90 రోజుల హుండీ ఆదాయం రూ.47,89,745లు వచ్చిందన్నారు. ఈ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థాన ఇన్స్‌పెక్టర్ రంగారావు పర్యవేక్షణలో కొనసాగిందన్నారు. లెక్కింపు కార్యక్రమంలో కామారెడ్డి, సిరిసిల్లకు చెందిన సునీతారెడ్డి ఆధ్వర్యంలో శ్రీరాజరాజేశ్వరి స్వామి ఆలయ భక్తులు పాల్గొన్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు ఆరె మోహన్ రావు, ఉప్పరి వెంకటేశం, రాగి చక్రపాణి, రాజు, పెంటయ్య



యాదాగౌడ్, బాగారెడ్డి, ఆలయ సిబ్బంది సూర్య శ్రీనివాస్, మధుసూదన్ రెడ్డి, లక్ష్మి నారాయణ, ప్రతాప్ రెడ్డి, శ్రీనివాస్ శర్మ బ్రహ్మచారి, సాయిబాబా, నరేష్, మహేష్, రమేష్, బలరాం, నర్సింలు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఉన్నత స్థాయికి చేరుకోవాలి

నవతెలంగాణ-పాపన్నపేట

విద్యార్థులు రాత్రింబవళ్లు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని అమెరికా దేశ మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా వైద్య సలహాదారు డాక్టర్ మన్నె ఉపేందర్ వెల్లడించారు. ఆయన చిన్నప్పుడు తాను చదువుకున్న పాపన్నపేట ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు విద్య పట్ల ప్రేరణ కల్పించారు. ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చంద్రుడి వైపు లక్ష్యం పెడితే కనీసం నక్షత్రాలైన అందుకోగలుగుతారని ఆయన సూచించారు. తాను ఇదే పాఠశాలలో పదో తరగతి వరకు చదివి ఉన్నత స్థాయికి చేరుకున్న విషయాన్ని ఆయన విద్యార్థులకు వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో పాపన్నపేట మండల



విద్యాధికారి నీలకంఠం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిసింగ్ ఇతర ఉపాధ్యాయులు, సర్పంచ్ గురుమూర్తిగౌడ్, ఎంపీటీసీ సభ్యులు ఆకుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రత్యేక తరగతుల నేపథ్యంలో విద్యార్థులకు అల్పాహారం

- జెడ్పీటీసీ మేఘాల సంతోష్

నవతెలంగాణ-కొల్చారం

పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతుల నేపథ్యంలో భాగంగా విద్యార్థులకు బుధవారం వరిగుంతం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జెడ్పీటీసీ మేఘమాల సంతోష్ కుమార్ స్నాక్స్ అందజేశారు. ఈ సందర్భంగా జెడ్పీటీసీ మేఘమాల మాట్లాడుతూ ఏప్రిల్ 3వ తేదీ నుంచి పదవ తరగతి పరీక్షలు ప్రారంభమవుతున్నట్లు తెలిపారు. పరీక్ష సమయం ఉదయం 9:30 గంటల నుంచి 12:30 గంటల వరకు ఉంటుందని తెలిపారు. ఇందుకోసం విద్యార్థులు ప్రత్యేక తరగతులతో విద్యపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని కోరారు. అలాగే వంద శాతం ఫలితాలు



సాధించాలనే సంకల్పంతో ఉపాధ్యాయ సిబ్బంది ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్ష ఫలితాల్లో మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు, పాఠశాల సిబ్బందికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

నేడు అంగడికిష్టాపూర్‌లో కంటి వెలుగు

నవతెలంగాణ-మర్కుక్



ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న రెండవ విడత కంటివెలుగు కార్యక్రమాన్ని మండలంలోని అంగడికిష్టాపూర్ గ్రామంలో గురువారం ఎమ్మెల్సీ వంటేరు యాదవ్ రెడ్డి, వంటేరు ప్రతాప్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, మర్కుక్ ఎంపీపీ పాండుగౌడ్, జడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్, మండల ప్రజాప్రతినిధులు హజరై ప్రారంభించనున్నట్లు మర్కుక్ ఎంపీడీవో ప్రవీణ్ తెలిపారు. ఈ కార్యక్రమానికి మండలంలోని ప్రజాప్రతినిధులు, అధికారులు సకాలంలో హజరై విజయవంతం చేయాలని కోరారు.

ఖమ్మం తరలిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ-రాయపోల్



టీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావం తర్వాత మొట్టమొదటి సభ ఖమ్మం జిల్లాలో నిర్వహించడంతో రాయపోల్ మండలంలోని బీఆర్ఎస్ నాయకులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. రాయపోల్ జెడ్పీటీసీ లింగాయపల్లి యాదగిరి, రాష్ట్ర నాయకులు మామిడి మోహన్ రెడ్డి, పీఏసీఎస్ వైస్ చైర్మన్ రవీందర్ గౌడ్, రాష్ట్ర యువజన విభాగం నాయకులు రాజీ రెడ్డి, సీనియర్ నాయకులు ఇప్ప దయాకర్‌ల ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఖమ్మం బహిరంగ సభకు తరలివెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖమ్మం సభతో దేశ రాజకీయాలలో మార్పు మొదలవుతుందని, నరేంద్ర మోడీ పాలనకు చరమగీతం పాడడానికి దేశవ్యాప్తంగా నాయకులను సీఎం కేసీఆర్ ఏకం చేసి బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దించడానికి సమర శంఖం పూరించనున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కల్లూరి శ్రీనివాస్, స్వామి, లక్ష్మారెడ్డి, రామచంద్రం గౌడ్, జగపతి రెడ్డి, లచ్చయ్య నందు, విష్ణు రెడ్డి, మురళి, స్వామి గౌడ్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

రవీంద్ర చారి దేహానికి ఓరుగంటి నివాళులు

నవతెలంగాణ-బెజ్జంకి

మండల కేంద్రానికి చెందిన కందుకూరి రవీంద్రచారి గుండె పోటుతో మృతి చెందగా బుధవారం రాష్ట్ర ఆహార భద్రత కమీషన్ సభ్యుడు ఓరుగంటి ఆనంద్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. రవీంద్రచారి మృతదేహానికి ఓరుగంటి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అంత్య క్రియల్లో పాల్గొని మృతుని కుమారుడు నగేష్‌ను ఓదార్చారు. మాజీ ఎంపీసీ చైర్మన్ పోచయ్య, ఓరుగంటి యువసేన సభ్యులు పాల్గొన్నారు.



బోయ శ్రీనివాస్‌ను పరామర్శించిన బీఆర్ఎస్ నాయకులు

నవతెలంగాణ మిరు దొడ్డి

సిద్దిపేట జిల్లా గ్రంధాలయ సంస్థ జిల్లా డైరెక్టర్ బోయ శ్రీనివాస్‌కు ఇటీవల కంటి ఆపరేషన్ జరిగిందన్న విషయం తెలుసుకుని బీఆర్ఎస్ నాయకులు ఆయనను బుధవారం పరామర్శించారు. విజిలెన్స్ కమిటీ మెంబర్‌లు గుర్రాల శ్రీనివాస్, ఎరుమని దుబ్బరాజం, జిల్లాసీనియర్ నాయకులు కరికే శ్రీనివాస్, శ్రీరాములు, పెరుడి వెంకట్ రెడ్డి, సామాజిక ఉద్యమ నాయకులు జలందర్ రెడ్డిలు అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలో శ్రీనివాస్‌ను పరామర్శించారు.



నవతెలంగాణ 4
సిద్దిపేట
గురువారం 19 జనవరి 2023



కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో ఖాళీ పోస్టుల భర్తీ

నవతెలంగాణ-ములుగు : కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో 4 వంట సహాయకురాలు, 1 స్వీపర్ పోస్టులు ఖాళీలు ఉన్నాయని బుధవారం మండల వైద్యాధికారి ఉదయ భాస్కర్ రెడ్డి, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ అరుణ తెలిపారు. వంట సహాయకురాలు స్వీపర్ పోస్టులకు దరఖాస్తు చేసుకోవాల్సిన వారు తునికి బొల్లారం కేజీబీవీ పాఠశాలలో ఉదయం 9 నుంచి సాయంత్రం 4:00 గంటల వరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. విద్యార్హత ఏడవ తరగతి పాసై ఉండాలని వారు తెలిపారు. దరఖాస్తులను జనవరి 22వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

మృతుడి కుటుంబానికి ఆర్థికసాయం



నవతెలంగాణ-మర్కూక్ : మండల కేంద్రమైన మర్కూక్ గ్రామానికి చెందిన ర్యాకం హరీన్ (35) అనారోగ్యంతో బాధపడుతూ మంగళవారం మృతి చెందాడు. బుధవారం మర్కూక్ సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థికసాయం అందజేశారు.ఆయన వెంట ర్యాకం స్వామి తదితరులున్నారు.

కంటి వెలుగు ఏర్పాట్లను పరిశీలించిన డీఎంహెచ్ఓ



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక పరిధిలోని 16వ వార్డులో ఈ నెల 19 న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం కానున్న సందర్భంగా ఏర్పాటు చేసిన కేంద్రాన్ని సిద్దిపేట జిల్లా వైద్యాధికారి (డిఎంహెచ్ ఓ) డా.కాశీనాథ్ బుధవారం పరిశీలించారు. కంటి వెలుగు కార్యక్రమానికి సంబంధించి ఎలాంటి అవాంతరాలు జరగకుండా అన్ని చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. కౌన్సిలర్ దేవుని లలిత చంద్రయ్య, వైద్య సిబ్బంది, ఆశాలు, పలువురు ఉన్నారు.

ఖమ్మం తరలిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-సిద్దిపేట

ఖమ్మంలో జరుగుతున్న బీఆర్ఎస్ భారీ బహిరంగ సభకు సిద్దిపేట పట్టణం నుంచి బీఆర్ఎస్ నాయకులు బుధవారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో ఏ పని చేపట్టినా విజయవంతమవుతుందన్నారు. బీఆర్ఎస్ పార్టీ దేశంలో రానున్న రోజుల్లో అధికారంలోకి వస్తుందన్నారు. తొలి బీఆర్ఎస్ సమావేశానికి వివిధ రాష్ట్రాల సీఎంలు రావడం వల్ల బీఆర్ఎస్ పార్టీకి ఉన్న ఆదరణ, మద్దతు తెలుస్తుందన్నారు. మంత్రి హరీశ్ రావు నాయకత్వంలో బహిరంగ సభ విజయవంతానికి తమ వంతుగా వెళుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొండం సంపత్ రెడ్డి, వేణుగోపాల్ రెడ్డి, అరవింద రెడ్డి, మిద్దె రవి, వెంకట్, రమేష్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు అన్ని విధాలుగా ఏర్పాట్లు చేయాలి



నవతెలంగాణ-తొగుట

ప్రజలకు అన్నివిధాలుగా ఏర్పాట్లు చేయాలని డీఎంహెచ్ఓ డాక్టర్ కాశీనాథ్ సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని పాఠశాలలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు క్యాంపు ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని తెలిపారు. వార్డుల వారిగా ప్రజలు శిబిరానికి హాజరయ్యే విధంగా వారికి సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్, వైద్య అధికారి రాధకిషన్, పంచాయతీ కార్యదర్శి శ్యామల, హెల్త్ సూపర్‌వైజర్ స్వామి తదితరులు ఉన్నారు.

సకాలంలో ఆస్తిపన్ను చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలి



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పురపాలిక పరిధిలోని 20 వార్డుల ప్రజలు తమ ఆస్తి పన్నును సకాలంలో చెల్లించి మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి కోరారు. బుధవారం పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట 8 వార్డులో కౌన్సిలర్ దుబ్బాక బాలకృష్ణ గౌడ్‌తో కలిసి రూ.30 లక్షల (టీయుఎఫ్ ఐడీసీ నిధులు) వ్యయంతో నూతనంగా నిర్మిస్తున్న మురికి కాల్వల నిర్మాణ పనులను కమిషనర్ పి.గణేష్ రెడ్డి పరిశీలించారు. అనంతరం ఇదే వార్డులో (ఎస్‌డీఎఫ్) నిధులు రూ.20 లక్షల వ్యయంతో నూతనంగా నిర్మించిన మున్సిపల్ వార్డు కార్యాలయాన్ని సందర్శించారు. మరో రూ.5 లక్షలు వ్యయంతో వార్డు కార్యాలయంలో చేస్తున్న ఫర్నిచర్, పార్టిషన్ బిగింపు, వైరింగ్ వంటి పలు పనులను ఆయన పరిశీలించారు.

బీఆర్ఎస్ సభకు తరలిన నాయకులు



నవతెలంగాణ-నంగునూరు

ఖమ్మంలో నిర్వహించిన బీఆర్ఎస్ ఆవిర్భావ సభకు నంగునూరు మండలానికి చెందిన ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయకులు బుధవారం తరలి వెళ్ళారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రిలు, మాజీ ముఖ్యమంత్రులు, జాతీయ నాయకులతో జరుగుతున్న తొలి భారీ బహిరంగ సభకు ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు కోరిక మేరకు నంగునూరు మండల బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తరలి వెళ్ళుతున్నట్లు వెల్లడించారు.

కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలి



నవతెలంగాణ-దుబ్బాక

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి కోరారు. 16 వార్డు కౌన్సిలర్ దేవుని లలితతో కలిసి కంటి వెలుగు కార్యక్రమ ఏర్పాట్లను బుధవారం పరిశీలించారు. ఈ నెల 19న పురపాలక కేంద్రంలోని 16వ వార్డులో గల పాత గ్లోబల్ స్కూల్‌లో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమ శిబిరానికి విచ్చేసి తమ కళ్ళను పరీక్షించుకొని సరియగు కంటి అద్దాలు పొందాలని వార్డు ప్రజలకు సూచించారు.

స్వయంభు దేవుని ప్రత్యేక పూజల్లో అదనపు కలెక్టర్



నవతెలంగాణ-కొండపాక

శ్రీ స్వయంభూ శంభు లింగేశ్వర స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాసరెడ్డి దంపతులు శ్రీ స్వయంభు దేవుని దర్శించుకుని ప్రత్యేక పూజలు, అభిషేకం నిర్వహించారు. అనంతరం ఆలయ సేవాసమితి సభ్యులు కలెక్టర్ దంపతులను ఘనంగా సన్మానించి శేష వస్త్రాలను అందజేశారు. వీరితో పాటు ఆలయ మహారాజ పోషకులు సికింద్రాబాద్‌కు చెందిన ఉప్పల పద్మ , రాజేశ్వర్ దంపతులు కూడా ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ గొల్లపల్లి రామచంద్రమూర్తి ఆలయ సేవా సమితి సభ్యులు మంచాల శ్రీనివాస్, పెద్దంకుల శ్రీనివాస్ గౌడ్, దేశాయిరెడ్డి, రాఘవరెడ్డి, గోనె శ్రీనివాస్, మంచాల కృష్ణమూర్తి, అమిరిశెట్టి వెంకటేశం, వెంకట రమణ, పెద్ది నరసయ్య, పబ్బోజు రాజయ్య పోల్ రెడ్డి బుచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం తరలి వెళ్ళిన బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-మద్దూరు

ఖమ్మం బీఆర్ఎస్ బహిరంగ సభకు మద్దూరు ఎంపీపీ బద్దిపడగ కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు మేక సంతోష్ కుమార్, మంద యాదగిరిల ఆధ్వర్యంలో దూల్మిట్ట బీఆర్ఎస్ నాయకులు భారీగా తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో రేబర్తి పీఏసీఎస్ చైర్మన్ నాగిళ్ల తిరుపతిరెడ్డి, మద్దూరు దూల్మిట్ట సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు వంగ భాస్కర్ రెడ్డి, చొప్పరి వరలక్ష్మి సాగర్, రమణ, సర్పంచులు, ఎంపీటీసీలు, గ్రామ శాఖ అధ్యక్షులు, బీఆర్ఎస్ నాయకులు తరలి వెళ్లారు

ఎర్రవల్లిలో 40 కోట్ల హారే రామ జపయజ్ఞం



నవతెలంగాణ-మర్కూక్

మండలంలోని సీఎం కేసీఆర్ దత్తత గ్రామమైన ఎర్రవల్లిలో హను మాన్ భక్త మండలి అధ్వర్యంలో 40 కోట్ల హారే రామ జపయజ్ఞం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ భక్త మండలి సభ్యులు మాట్లాడుతూ శత కోటి హరే రామ జపయజ్ఞంలో నిర్వహిస్తున్న కార్యక్రమంలో బాగంగా బుధవారంతో హరే రామ జపయజ్ఞం 40 కోట్లకు చేరిందన్నారు. ఉ.,6 గంటల నుంచి సా.6 గంటల వరకు ఈ హరే రామ జపయజ్ఞం కొనసాగుతుందన్నారు. ఈ జపయజ్ఞంలో మర్కూక్ ఎంపీపీ తాండ పాండుగౌడ్, జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రాంచంద్రం యాదవ్‌లు పాల్గొన్నారు. ఈ జపయజ్ఞంలో పాల్గొన్న భక్తులకు ఎర్రవల్లి సర్పంచ్ మొండి భాగ్యబిక్షపతి అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి భక్తులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ వైస్ చైర్మన్ కమ్మరి బాలరాజు, నాచారం ఆలయ చైర్మన్ హరిపంతులు, ఉపసర్పంచ్ కనకయ్య, వెంకట్ రెడ్డి, మునిరాజు, పాండు గీసు మల్లేశం, మునిరాజు, మేకల శ్రీనివాస్, శేఖర్,తదితరులున్నారు.

జంతు సంక్షేమం కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలి

- జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్ ఖాన్



నవతెలంగాణ-కొండపాక

జంతువుల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని జిల్లా అదనపు కలెక్టర్ ముజామిల్ ఖాన్ తెలిపారు. బుదవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని జిల్లా పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని జూనియర్ వెటర్నరీ అసిస్టెంట్ సర్జర్‌లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ జంతు సంక్షేమం కోసం ప్రతి పౌరుడు విదిగా పాటించాల్సిన నిబంధనలను విఎఎస్ డాక్టర్లు అందరికి తెలపాలని సూచించారు. వెటర్నరీ దవాఖాన ప్రాంతంలో ఉన్న పౌల్ట్రీలు, గొర్రెల, పందులు, డైరిఫాంల వివరాలను తప్పనిసరిగా సేకరించుకోవాలన్నారు. తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకువచ్చిన దళిత బందు పథకంలో లబ్దిదారులు పౌల్ట్రీ, డైరీల వల్ల లాభదాయకం పోందుతున్నారన్నారు. లబ్దిదారులతో తరచుగా సంప్రదింపులు జరపాలన్నారు. వారు పొందుతున్న లాభాలను మలివిడత దళిత బందులో తెలిపి చాలా మంది లబ్దిదారులు యూనిట్‌లను ఎంపిక చేసుకుంటారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎలాంటి పథకాలు వచ్చినా రైతులకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధకశాఖ అధికారి డా.జగత్ కూమార్ రెడ్డి, డిప్యూటీ డైరెక్టర్, డా అశోక్ కుమార్, సహయ సంచాలకులు డా.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

- 28న కలెక్టరేట్ ముట్టడిని జయప్రదం చేయాలి



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించి కార్మికుల న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలని బిల్డింగ్ అండ్ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రవికుమార్ అన్నారు. బుధవారం సిద్దిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణరంగ కార్మికుల సమస్యలపై ఈ నెల 28న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు తెలిపారు. 55 సంవత్సరాలు పూర్తి చేసుకున్న కార్మికుడికి ప్రతి నెల రూ.5000 పెన్షన్ ఇవ్వాలని, ఇల్లు లేని వారికి డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేయాలని, అర్హులైన కార్మికులకు ఉచిత మోటార్ వాహనాన్ని అందించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల సమస్యల పరిష్కారానికి చేపట్టనున్న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాన్ని కార్మికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు కనక స్వామి, చందర్, సత్యం, ఎల్లయ్య, మల్లయ్య, హనుమంతు, సత్యనారాయణ, సుజాత పాల్గొన్నారు.

కంటి వెలుగు పరీక్ష కేంద్రాల పరిశీలన



నవతెలంగాణ-సిద్దిపేట

రెండో విడత కంటి వెలుగు కేంద్రాలను మున్సిపల్ కమిషనర్ రవీందర్ రెడ్డి బుధవారం తన సిబ్బంది, ఆయా అవార్డుల కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు. 2వ వార్డులోని శాలివాహన కుమ్మరి సంఘం, 21వ వార్డులోని ఉర్దూ మీడియం పాఠశాల, 24వ వార్డులోని మహిళా సమాఖ్య భవనం, 7వ వార్డులోని నీల కంటేశ్వర దేవాలయం, 31వ వార్డులోని మహిళా భవనంలో జరుగుతున్న ఏర్పాట్లను కమిషనర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డుల కౌన్సిలర్లు టీఆర్ఎస్ నాయకులు నాయిని చంద్రం, ముత్యాల శ్రీదేవి బుచ్చి రెడ్డి, అత్తర్ పటేల్, మున్సిపల్ అధికారులు శ్రీనివాస్ రెడ్డి, మహేష్, సతీష్, గోపయ్య పాల్గొన్నారు.

ఎస్సీ ఎస్టీ అట్రాసిటి బాధితులకు నష్ట పరిహారం చెల్లించాలి

- జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సభ్యులు పి.శంకర్



నవతెలంగాణ-కొండపాక

ఎస్సీ ఎస్టీ అత్యాచారాలకు గురైన బాధితులకు చట్టం ప్రకారం తక్షణ సహాయం, నష్టపరిహారం చెల్లించి, పునరావాసం కల్పించాలని జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటి సభ్యులు పి.శంకర్ డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో దళిత అభివృద్ధి శాఖ జిల్లా అధికారి కవితకు బాధితులతో కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ జిల్లాలో దాదాపు 160 మందికి పైగా బాధితులకు నష్టపరిహారం చెల్లించాలని కోరారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసిన ఏడు రోజుల్లో మొదటి విడత, చార్జిషీటు వేసిన తర్వాత రెండవ విడత నష్టపరిహారం చెల్లింపులో తీవ్ర జాప్యం చేయడం తగదన్నారు. ప్రతి నెల చివరన పౌర హక్కుల దినోత్సవం జరపాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి, ఎంఆర్ పీఎస్ రాష్ట్ర నాయకులు మైస రాములు, డీబీఎఫ్ జిల్లా కార్యదర్శి బ్యాగరి వేణు, ఎంఆర్‌పీఎస్ నాయకులు అంజనేయులు, ములుగు కొత్తూర్ బాధితురాలు బ్యాగరి జయమ్మ పాల్గొన్నారు.

కంటి వెలుగు కేంద్రాన్ని పరిశీలించిన డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ



నవతెలంగాణ-మద్దూరు

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కంటి వెలుగు రెండో విడత కార్యక్రమం ఏర్పాట్లను సిద్దిపేట డిప్యూటీ డీఎం అండ్ హెచ్ఓ సౌమ్య బుధవారం మండల కేంద్రంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మక కంటి వెలుగు కార్యక్రమంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా అధికారులు చూసుకోవాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రజిత ఎంపీడీవో శ్రీనివాస్ గౌడ్, సర్పంచ్ జనార్దన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు సూపర్వైజర్ ప్రేమలత, ఏఎన్ఎం జ్యోతి, పాల్గొన్నారు.

పంట సాగు, పీఎం కిసాన్ ఈకేవైసీ నమోదు వేగవంతం చేయాలి

- ఆయిల్ ఫామ్ సాగు దిశగా రైతులను ప్రోత్సహించాలి
- జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్



నవతెలంగాణ-దుబ్బాక

యాసంగిలో వేసిన పంటలను సర్వే నెంబర్ల వారీగా నమోదు చేయాలని, ప్రధానమంత్రి కిసాన్ ఈ-కేవైసీ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా వ్యవసాయ అధికారి శివప్రసాద్ ఆదేశించారు. బుధవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 1వ వార్డులోని రైతు వేదికలో దుబ్బాక డివిజన్ స్థాయి దుబ్బాక, మిరుదొడ్డి, తొగుట, దౌల్తాబాద్ మండలాల ఏవోలు, ఏఈఓలతో నిర్వహించిన సమావేశానికి జిల్లా వ్యవసాయాధికారి శివప్రసాద్ హాజరై మాట్లాడారు. సిద్దిపేట జిల్లా స్థాయిలో 6 వేల ఎకరాలకు సరిపడా ఆయిల్ ఫామ్ మొక్కలు ఉన్నాయన్నారు. వీలైనంత త్వరగా రైతుల పొలాల్లో డ్రిప్ సర్వే నిర్వహించి డీడీలు కట్టించాలన్నారు. పంటలకు తెగులు సోకుతున్నందున వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చేపట్టవలసిన చర్యలను ఎప్పటికప్పుడు ఏవోలు, ఏఈఓలు సందర్శిస్తూ రైతులకు సూచనలు ఇవ్వాలని ఆదేశించారు. దుబ్బాక మండల పరిధిలో 18 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ పంటను సాగు చేస్తున్న రైతులు గట్టు సంజీవ్, బండుగుల ప్రకాష్ పంట పొలాలను ఆయన సందర్శించారు. ఈ సమీక్షా సమావేశంలో దుబ్బాక, మిరుదొడ్డి మండలాల ఉద్యాన శాఖ అధికారి ఆర్.బాలాజీ, ఏడిఏ శ్యామ్ సుందర్, దుబ్బాక, మిరుదొడ్డి, తొగుట, దౌల్తాబాద్ మండలాల ఏవోలు ప్రవీణ్, గోవింద్, మోహన్, ఏఈఓలు పాల్గొన్నారు.

కంటి వెలుగు ఏర్పాట్లను పరిశీలించిన అదనపు ట్రైనీ కలెక్టర్



నవతెలంగాణ-తొగుట

కంటి వెలుగు కార్యక్రమం పండుగల ప్రారంభించాలని అదనపు ట్రైనీ కలెక్టర్ ఫైజాన హైమద్ అన్నారు. గురువారం జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో రెండవ విడత కంటి వెలుగు కార్యక్రమం ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కంటి సమస్యలు పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన కార్య క్రమం పండుగలా ప్రాంభించాలని అధికారులకు సూచించారు. 18 సంవత్సరాలు దాటినా ప్రతి ఒక్కరూ కంటి పరీక్షలు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీధర్, వైద్య అధికారి రాధకిషన్, ఎంపిఓ, సర్పంచ్ కొండల్ రెడ్డి, ప్రధానోపాధ్యాయులు నర్సయ్య హెల్త్ సూపర్‌వైజర్ స్వామి, శ్యామల, పంచాయతీ కార్యదర్శి శ్యామల ఏఎన్ఎంలు రజిని, అనురాధ, అప్తో మెట్రిస్ట్ సాయిలు, ఆశా కార్యకర్తలు స్వేచ్ఛా, కవిత, లావణ్య, పుష్ప లత, మహేశ్వరి తదితరులు ఉన్నారు.

రైతులు వరి పంట సస్యరక్షణ చర్యలు పాటించాలి



నవతెలంగాణ -మద్దూరు

రైతులు వరి పంట సస్య రక్షణ చర్యలు పాటించాలని మద్దూరు ఏవో రామకృష్ణ అన్నారు. ఈ సందర్భంగా మండలంలో సలాక్ పురం గాగిల్లాపూర్ గ్రామాలలో వరి పొలాలను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి నాటు వేసిన పొలాలలో కాండం తొలుచు పురుగు లేదా ముగిపురుగు విపరీతంగా ఆశించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ పురుగుల వలన వరి పంట నాటు వేసినప్పటి నుంచి పంట ఎదగకుండా చేస్తూ తీవ్ర నష్టం చేస్తుందని ఆయన తెలిపారు . రైతులు తప్పకుండా క్లోరాంతరాన్నిలిప్రోలు గుళికలు నాలుగు కిలోలు కార్ట్ ఆఫ్ హైడ్రోక్లోరైడ్ 400 గ్రాములు, లేదా కోరాజిన్ 60 ఎం.ఎల్ ఒక ఎకరానికి పిచికారి చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కాండం తొలిచూ పురుగు మోగి పురుగు నుంచి వరి పంటను కాపాడుకోవచ్చని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు రాకేష్ ,అఖిల్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

21 నుంచి 42వ ఉర్సే షరీఫ్ ఉత్సవాలు



నవతెలంగాణ-సిద్దిపేట

ఈ నెల 21 నుంచి మూడు రోజులపాటు 42వ ఖాజా మహమ్మద్ ఫాజిల్ అఫ్జల్ సాహెబ్ ఖిబ్లా చిష్తి, 27 వ ఖాజా మహమ్మద్ షరీఫ్ సాబేర్ చిస్తి ఉర్సు షరీఫ్ ఉత్సవాలు ఘనంగా నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆశ్రమ పీఠాధిపతి ఖాజా మహమ్మద్ హకీమ్ షరీఫ్ చిస్తి తెలిపారు. బుధవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 21న గ్రంధారాధన, 22న దీపాలంకరణ, 23న ముగింపు సందర్భంగా ప్రత్యేక భజనలు ఉంటాయని తెలిపారు. ఈ ఉత్సవాలకు రాష్ట్రంలోని అన్ని జిల్లాలతో పాటు, కర్ణాటక, మహారాష్ట్ర , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు వస్తారని, వివిధ ఆశ్రమ పీఠాధిపతులు వస్తారని తెలిపారు. పీఠాధిపతులు భక్తులకు వివిధ అంశాలను వివరిస్తారని తెలిపారు. ధర్మం ఒకటేనని, మోక్ష సాధనకు చేయాల్సిన పనులను తెలియజేస్తామన్నారు. తమ ట్రస్టు ద్వారా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. అనంతరం ఉత్సవాలకు సంబంధించిన క్యాలెండర్లను, కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ట్రస్ట్ సభ్యులు పాజిలి, నాయబి, మిర్జాయి కళందరి, ప్రభుదాస్, రాజు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి బీజేపీలోకి వార్డు సభ్యులు

- ఎమ్మెల్యే రఘునందన్ రావు ఆధ్వర్యంలో చేరికలు



నవతెలంగాణ-రాయపోల్

బీఆర్ఎస్ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ పార్టీ నుంచి దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు ఆధ్వర్యంలో బీజేపీలో ముగ్గురు వార్డు సభ్యులు చేరారు. వారికి ఎమ్మెల్యే బీజేపీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ ప్రభుత్వం చేపడుతున్న నియంతృత్వ పాలనకు వ్యతిరేకంగా ప్రజలంతా ఏకం కావాలన్నారు. రాయపోల్ మండలం అనాజిపూర్ గ్రామానికి చెందిన వార్డు సభ్యులు తోటలచ్చు బాలపోశయ్య, కుర్రోని యాదగిరి, పుల్లె వెంకటి, మాజీ విద్యా కమిటీ చైర్మన్ వెంకని మల్లయ్యలు బీజేపీలో చేరడం హర్షించదగ్గ విషయమన్నారు. తెలంగాణ వస్తే బ్రతుకులు మారి బంగారు తెలంగాణ అవుతుందని కలలు కంటే మద్యం తెలంగాణ చేసిన బీఆర్ఎస్‌ను ఓడించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు స్వార్థం కోసం ప్రజలను మభ్యపెడుతూ, తమ ఆస్తులు కూడబెట్టుకుంటున్నారే తప్ప ఏనాడు కూడా పేదలకు ఒరగబెట్టిందేమీ లేదన్నారు. కేవలం కల్లబొల్లి మాటలతో పబ్బం గడుపుతూ రాజ్యమేలుతున్నారన్నారు. దళితులకు మూడెకరాల భూమి, దళిత బంధు, రైతులకు రుణమాఫీ ఇలా ఎన్నో హామీలను ఇచ్చి వాటిని నెరవేర్చక కాలం గడుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా అధికార ప్రతినిధి గజ్వేల్ రామచంద్రం, అనాజీపూర్ శక్తి కేంద్ర ఇన్‌చార్జి నీల స్వామి, మండల సీనియర్ నాయకులు హరికృష్ణ గౌడ్, అమ్మని యాదయ్య, జోడు హనుమంతు, చాకలి రవి, చాకలి వెంకటి, తొగట్లచ్చు రవి తదితరులు పాల్గొన్నారు.

రెడ్డి కార్పొరేషన్ సాధనకై ఉద్యమిస్తాం



నవతెలంగాణ-గజ్వేల్

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రెడ్ల హక్కుల సాధనకై రెడ్డి కార్పొరేషన్ సాధన ధ్యేయంగా రాష్ట్రవ్యాప్తంగా ఉమ్మడి జిల్లాల తో పాటు హైదరాబాద్ చుట్టుపక్కల 100 రోజుల్లో 12 సభలు నిర్వహించాలని తీర్మానం చేసినట్లు రెడ్డి జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులు బుట్టం మాధవరెడ్డి, జాగృతి వ్యవస్థాపక సభ్యులు మధుసూదన్ రెడ్డి ,రెడ్డి జాగృతి అధ్యక్షులు ఉప్పల్ రెడ్డి, జాగృతి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు సుంకటి నరసింహారెడ్డి, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు నర్సింహారెడ్డి తెలిపారు. గజ్వేల్ ప్రెస్ క్లబ్‌లో బుధవారం సభలకు సంబంధించిన వాల్ పోస్టర్లను వారు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేసే వరకు ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని వారు పేర్కొన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో తిమ్మక్క పల్లి సర్పంచ్ రాజిరెడ్డి, అంకిరెడ్డిపల్లి సర్పంచ్ వెంకన్న నరసింహారెడ్డి , సర్పంచుల ఫోరం అధ్యక్షులు రాజిరెడ్డి, జాలిగామ ఎంపీటీసీ బూరుగుపల్లి రాజిరెడ్డి, మహిళా నాయకురాలు బాలలక్ష్మి, ప్రభాకర్ రెడ్డి, వెంకట్రామిరెడ్డి, పి నరసింహ రెడ్డి, యాదిరెడ్డి, నితీష్ రెడ్డి ,బి నరసింహ రెడ్డి, బి జనార్దన్ రెడ్డి, సిహెచ్ అంజిరెడ్డి, ఎం శ్రీకాంత్ రెడ్డి, జాన్ రెడ్డి, సిహెచ్ కొండల్ రెడ్డి, ఎం బాలకృష్ణారెడ్డి, రవీందర్ రెడ్డిలు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం తరలిన దుబ్బాక బీఆర్ఎస్ నాయకులు



నవతెలంగాణ-దుబ్బాక

ఖమ్మంలో బుధవారం జరుగనున్న బీఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభకు దుబ్బాక బీఆర్ఎస్ నాయకులు దుబ్బాక నుంచి భారీ సంఖ్యలో తరలివెళ్లారు. దుబ్బాక, అక్బర్ పేట భూంపల్లి మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులు బాణాల శ్రీనివాస్, జీడిపల్లి రవీందర్, దుబ్బాక పీఏసీఎస్ చైర్మన్ శేర్ల కైలాష్‌లు మాట్లాడుతూ, సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని దేశ ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. దేశవ్యాప్తంగా త్వరలో జరగబోవు సార్వత్రిక ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ అధిక సీట్లను కైవసం చేసుకుంటుందని ఈ సందర్భంగా వారు ఆశాభావం వ్యక్తం చేశారు. సర్పంచ్‌లు పోతనక రాజయ్య, కుమ్మరెంకు కుమార్, సద్ది రాజిరెడ్డి, కాస నాగభూషణం, బీఆర్ఎస్ నాయకులు గన్నె భూమిరెడ్డి, ఆర్.రాజమౌళి, పెరుగు పర్వతాలు యాదవ్, చింతల ప్రభాకర్, సోమరపు స్వామి, పాత్ లోత్ బాలకిషన్, దుంపటి పోషాద్రి, పలువురు ఉన్నారు.

పద్మశాలి సంఘం అధ్యక్షుడికి సన్మానం



నవతెలంగాణ-దుబ్బాక

దుబ్బాక పద్మశాలి సంఘం నూతన అధ్యక్షుడిగా గాజుల తిరుపతి గెలుపొందడం పట్ల జిల్లా కార్యవర్గ సభ్యుడు శ్రీరాం రామకృష్ణ ప్రభు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు గాజుల తిరుపతిని, ఉపాధ్యక్షుడు ద్యావనపల్లి రవీందర్‌లను ఆయన శాలువా కప్పి సన్మానించారు. నూతన అధ్యక్ష, కార్యవర్గం పద్మశాలీల ఐక్యతకు సమాజం అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. హైకోర్టు అడ్వకేట్ శ్రీనివాస్, రాజేందర్, వరప్రసాద్‌లు ఉన్నారు.

రక్తదాత సేవకుడికి సన్మానం



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన రక్తదాత సేవకుడు రంగధాం భానును బుధవారం నర్మెట గ్రామంలో సన్మానించారు. రంగధాం భాను నంగునూరు మండలం నర్మెట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2014-15వ సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేసుకున్నాడు. ఎంతో మందికి బ్లడ్ తక్కువగా ఉండి ప్రాణాలతో కొట్టుముట్టాడుతున్న వారికి బ్లడ్ డొనేట్ చేస్తున్నారు. తమ చిన్ననాటి మిత్రుడు రంగధాం భాను ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలతో పైస్థాయికి ఎదగాలని నవీన్, మహేష్, బాలకృష్ణ, రాజమోహన్ రెడ్డి, మహేష్, రాకేష్, బాల కిషన్ తదితర మిత్రులు కలసి సన్మానించి మాట్లాడారు. ఈ సందర్భంగా భాను మాట్లాడుతూ తల్లి కన్నీళ్లు తన బిడ్డను కాపాడుకో లేవు, కానీ రక్తం కాపాడు తుందన్నారు. ఎదుటివారు రక్తం తక్కువగా ఉండి ప్రాణాలతో కొట్టుముట్టాడుతున్నప్పుడు వారికి రక్తదానం చేద్దామన్నారు. ప్రాణాలనే కాదని, వారి కుటుంబాన్ని రక్షించిన వాళ్ళమవుతామన్నారు. ముందుముందు చదువుకున్న పాఠశాలలో రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేద్దామని అన్నారు.



పేదలకు వైద్యం అందించడమే ప్రధాన లక్ష్యం

- ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి

నవతెలంగాణ-గజ్వేల్



పేదలకు వైద్యం అందించడమే ప్రధాన లక్ష్యమని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, మాజీ మున్సిపల్ చైర్మన్ గాడిపల్లి భాస్కర్ అన్నారు. బుధవారం గజ్వేల్ పట్టణంలో శివదుర్గ స్కిన్ ఆసుపత్రిని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వంతో పాటు ప్రైవేటు వైద్యం ప్రజలకు అందుబాటు ఉంటుందన్నారు. పేదలకు సేవలందించాలని సూచించారు. కార్యక్రమంలో ఆసుపత్రి నిర్వాహకులు మారుతి, మున్సిపల్ వైస్ చైర్మన్ జకీర్, కొండపోచమ్మ డైరెక్టర్ నిమ్మ రమేష్, కౌన్సిలర్ గోపాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, సంతోషి రామచంద్ర చారి, మెడికల్ అసోసియేషన్ నాయకులు వెంకటేశ్వర్లు, గజ్వేల్ పట్టణ యూత్ బి ఆర్ ఎస్ వి వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాటి వినయ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆత్మగౌరవాన్ని చాటుతున్న సీఎం కేసీఆర్

నాచారం దేవస్థానం మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి

నవతెలంగాణ-గజ్వేల్



సీఎం కేసీఆర్ ప్రతి సామాజికవర్గానికి ఆత్మ గౌరవాన్ని చాటుతున్నారని వర్గల్ మండలం నాచారం దేవస్థానం మాజీ చైర్మన్ కొట్టాల యాదగిరి అన్నారు. బుధవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ 2018 అసెంబ్లీ ఎన్నికల్లో గజ్వేల్‌లో ముదిరాజ్ ఆత్మీయత ఆత్మగౌరవ సభ నిర్మించి సీఎం విజయానికి కృషి చేసిన ముదిరాజులకు రూ.నాలుగు కోట్లతో రెండు ఎకరాల స్థలం కేటాయించి భవన నిర్మాణానికి చర్యలు తీసుకున్నారని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలతో పాటు అన్ని సామాజిక వర్గాలకు పెద్దపీట వేశారన్నారు. గజ్వేల్ నియోజకవర్గం స్థాయి ముదిరాజులకు సరిపోను గజ్వేల్ లో భారీ ఆత్మగౌరవ భవనం నిర్మాణం పూర్తి చేసుకొని ప్రారంభానికి సిద్ధమైందన్నారు. మంత్రి హరీష్ రావు, ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి ఆత్మగౌరవ భవనాలకు ఎంతో సహకారం అందిస్తున్నారు. రాజకీయంగా ఆర్థికంగా ముదిరాజులకు అవకాశాలు కల్పించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

కేవీపీఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ



నవతెలంగాణ-సదాశివపేట

కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) -2023 మహనీయుల క్యాలెండర్‌ను సదాశివపేట తహసీల్దారు మనోహర్ చక్రవర్తి చేతుల మీదుగా బుధవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహనీయుల ఆశయాలు, లక్ష్యాలు ప్రతిభింబించే విధంగా మహనీయుల ఫోటోలు నినాదాలతో కేవీపీఎస్ క్యాలెండర్ తీసుకురావడం అభినందనీయమని అన్నారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు పి. అశోక్ మాట్లాడుతూ.. మహనీయులు అంబేద్కర్, పూలే, కారల్ మార్క్స్, పెరియార్, నారాయణగురు,సాహు మహారాజ్, నెల్సన్ మండేలా ప్రజల కోసమే జీవితాంతం నిస్వార్థంగా సేవ చేసిన రిటైర్డ్ ఐఎఎస్ అధికారులు ఎస్ఆర్ శంకరన్, కృష్ణన్ చిత్రపటాలు, నినాదాలతో కేవీపీఎస్ క్యాలెండర్ తీసుకువచ్చామన్నారు. మహనీయుల ఆశయ సాధనకు నిరంతరం కేవీపీఎస్ కృషి చేస్తున్నదన్నారు. కేవీపీఎస్ అధ్యక్ష కార్యదర్శులు టి మల్లేశ్, మహేష్ నాయకులు సుధాకర్, శ్రీను, అనీల్, నాగరాజ్, సురేష్ ,పవన్, ఆశ్వక్, దావిద్, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

పిల్లల ఆరోగ్యంపై దృష్టి సారించాలి



నవతెలంగాణ-ఝరాసంగం

మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో గల అంగన్వాడి కేంద్రాలలో పనిచేస్తున్న ఆయలు పిల్లల ఆరోగ్యం వారి పరి శుభ్రతపై దృష్టి సారించాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ సునీత అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వివిధ గ్రామాల అంగన్వాడీల ఆయనకు అజీమ్ ప్రేమ్ జీ సంస్థ సహకారంతో అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. అంగన్వాడీల ఆవరణలను పరిశుభ్రంగా ఉంచి, పిల్లలకు ఆటపాటలతో ఆడించాలన్నారు. సంస్థ ప్రతినిధి రమణ, వివిధ గ్రామాల అంగన్వాడీల ఆయలు తదితరులు పాల్గొన్నారు.

చిట్టిల చీటింగ్ కేసులో నలుగురి కి జైలు శిక్ష

నవతెలంగాణ-పటాన్‌చెరు

చిట్టీల చీటింగ్ కేసులో నలుగురికి ఒక సంవత్సరం జైలు శిక్ష, రూ.500 జరిమానాను సంగారెడ్డి కోర్టు విధించినట్టు పటాన్‌చెరు పోలీసులు తెలిపారు. బుధవారం పటాన్‌చెరు పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. 2015లో పటాన్‌చెరు మండలం ముత్తంగి గ్రామానికి చెందిన రామస్వామి, అతని భార్య మానెమ్మ అతని బావమరిది యేసు, యేసు భార్య లీలలు చిట్టీలు వేసేవారు. అతని వద్ద చిట్టీలు వేసిన వ్యక్తులకు చిట్టి డబ్బులు ఇవ్వకుండా పారిపోవడంతో.. ముత్తంగి గ్రామానికి చెందిన సందీప్ గౌడ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. దీంతో ఆ నలుగురు వ్యక్తులపై చీటింగ్, చిట్ ఫండ్ ఆక్ట్ ప్రకారం అప్పటి ఎస్ఐ నవీన్ కుమార్ కేసు నమోదు చేసి నేరస్తులను అరెస్టు చేసి రిమాండ్ తరలించారు. నేరం రుజువు అయినందున సంగారెడ్డి న్యాయమూర్తి శశిధర్ రెడ్డి నలుగురి నేరస్తులకు ఒక సంవత్సరం జైలు శిక్ష, రూ.500 జరిమానా విధించారు. ఈ కేసుకు జే.శ్రీనివాస్‌రెడ్డి పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా వ్యవహరించారని పోలీసులు పేర్కొన్నారు.

ఎస్సీ వర్గీకరణ బిల్లును చట్టబద్ధం చేయాలి



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

'బీజేపీ అధికారంలోకి వస్తే వందరోజుల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చి 9 ఏండ్లు గడుస్తున్నా పరిష్కారం చూపెట్టకుండా నిర్లక్ష్యం చేయడం అన్యాయమే. ఎన్నో వివాదాస్పద బిల్లులను పార్లమెంట్ ద్వారా ఆమోదింపజేసుకుంటూ అందరూ అనుకూలంగా ఉన్న పైసా కూడా భారం పడని న్యాయమైన వర్గీకరణ సమస్య పరిష్కారం విషయంలో బీజేపీ చేస్తున్న తీవ్రమైన నిర్లక్ష్యమే మాదిగ, మాదిగ ఉపకులాల సమాజానికి శాపంగా మారుతోంది. వర్గీకరణ చేస్తారా.. చేయరా తక్షణమే తేల్చాలి' అని ఎమ్మార్పీఎస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జి ముక్కపల్లి రాజు మాదిగ, సిద్దిపేట జిల్లా కో కన్వీనర్ ముంద్రాతి కృష్ణ మాదిగ అన్నారు. ఎస్సీ రిజర్వేషణ చట్టబద్ధత విషయంలో బీజేపీ చేస్తున్న తీవ్రమైన నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్, ఎ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో దుబ్బాక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్యే రఘునందన్ రావుకు వినతిపత్రం అందజేశారు. ఎస్సీ వర్గీకరణ తీవ్రతను అర్థం చేసుకొని కేంద్రంలోని బీజేపీ పెద్దలకు తెలియజెప్పి వర్గీకరణ సమస్య పరిష్కారానికి సత్వరం చొరవ చూపాలని, లేనిపక్షంలో బీజేపీని ప్రధాన దోషిగా చేసుకొని ఉద్యమాలను ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణ కోసం కేంద్ర ప్రభుత్వం పెద్దలతో మాట్లాడి వర్గీకరణ త్వరగా జరిగేలా కృషి చేస్తానని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. కార్యక్రమంలో బింగి పవన్ కళ్యాణ్ మాదిగ, సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జి,పెర్క ప్రశాంత్ మాదిగ ,సిద్దిపేట టౌన్ కన్వీనర్, చెబర్తి మహేష్ మాదిగ ,మర్కుక్ మండల కన్వీనర్ నాయకులు పైసా బాబుమాదిగ, ముక్కని శివమాదిగ, ములుగు స్వామిమాదిగ, సాగర్ మాదిగ, శ్రీనివాస్ మాదిగ, గిరి, నగేష్ మాదిగ, వెంకటేష్ మాదిగ, రాజుమాదిగ, రాజుమాదిగ, వికాస్ మాదిగ ,ప్రకాష మాదిగ ,కనకరాజు మాదిగ, కార్తిక్మా మాదిగ ,వినయ్, రాజేశ్,కనక రాజు,ప్రభాకర్, చంద్,హరి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

దారులన్నీ ఖమ్మం వైపే



నవతెలంగాణ -గజ్వేల్

ఖమ్మం పట్టణంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభకు గజ్వేల్ నియోజకవర్గం లోని దారులన్నీ ఖమ్మం వైపు నడిచినట్టు కనిపించింది. బుధవారం నిర్వహించిన బహిరంగ సభకు సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ పార్టీ నేతలు, కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో తరలి వెళ్లారు. రోడ్లన్నీ గులాబీ మయంగా మారాయి. ఏ రోడ్డులో చూసినా నాయకులు, కార్యకర్తలు భారీ వాహనాలు, బైరాకులు, జెండాలతో గులాబీ రంగు పూసినట్లు కనిపించింది. ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాపరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఆత్మ కమిటీ డివిజన్ చైర్మన్ వుడెము కృష్ణారెడ్డి, గజ్వేల్ మున్సిపల్ వైస్ చైర్మన్ జకీర్, మండల పార్టీ అధ్యక్షులు, ఎంపీపీ అమరావతి, జెడ్పీటీసీ మల్లేశం, జిల్లా సహకార బ్యాంకు చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, గ్రంథాల సంస్థ చైర్మన్ లక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఎంపీటీసీ ల వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్, నియోజకవర్గ నాయకులు నూనె కుమ్మరి యాదవ్, నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల నుండి జడ్పిటిసి ఎంపీపీలు సర్పంచులు సింగిల్ విండో చైర్మన్లు, మున్సిపల్ చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, వార్డు అధ్యక్షులు తరలి వెళ్లారు.

కంటి వెలుగు క్యాంపులను పరిశీలించిన కలెక్టర్

నవతెలంగాణ-సంగారెడ్డి

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కంటి వెలుగు కార్యక్రమం సాఫీగా జరిగేలా అన్ని ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు సూచించారు. బుధవారం అదనపు కలెక్టర్ రాజార్షి షాతో కలిసి సదాశివపేట మండలం ఆత్మకూరు పిహెచ్సిలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. కంటి వెలుగు బృందం అన్ని ఏర్పాట్లతో టేబుల్ వారీగా నిర్వహించాల్సిన విధులను అడిగారు. అక్కడ నిర్వహిస్తున్న ట్రయల్ రన్ ను పరిశీలించారు. పీహెచ్సీ, పరిసరాలు పరిశుభ్రంగా ఉండడంతో పాటు నిబంధనల మేరకు కంటి వెలుగు కార్యక్రమం నిర్వహణకు కావలసిన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేసిన ఆయా మెడికల్ ఆఫీసర్, ఎంపీఓ, పంచాయతీ కార్యదర్శి, తదితరులను అభినందించారు. కంటి పరీక్షలకు వచ్చే వృద్ధులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని, టైం స్లాట్స్ మేరకు వారు వచ్చేలా చూడాలని, క్యూ లైన్ మెయింటైన్ చేయాలని, వచ్చిన అందరిని ఏర్పాటు చేసిన కుర్చీలలో



కూర్చునే విధంగా చూడాలని తెలిపారు. కంటి వెలుగు క్యాంపునకు వచ్చే ప్రజల కోసం టెంట్, కుర్చీలు త్రాగునీరు, తదితర ఏర్పాట్లపై కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేశారు. సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. 19న ఉదయం 9:00 గంటలకు క్యాంపు ప్రారంభం అవుతుందని తెలిపారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. గాయత్రీ దేవి, కంటి వెలుగు వైద్య బృందం, పీహెచ్సీ మెడికల్ ఆఫీసర్, మండల పంచాయితీ అధికారి, పంచాయతీ కార్యదర్శి, గ్రామ సర్పంచ్, ఇతర ప్రజాప్రతినిధులు ఉన్నారు.

నేటి నుంచే రెండో విడత కంటి వెలుగు

- నియోజకవర్గంలో 14 చోట్ల శిబిరాలను ప్రారంభించనున్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-పటాన్‌చెరు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన కంటి వెలుగు రెండో విడత కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని పటాన్ చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. 19వ తేదీ నుండి వంద రోజుల పాటు నియోజకవర్గ వ్యాప్తంగా అన్ని గ్రామాలు, మున్సి పాల్టీలు, డివిజన్ల పరిధిలో కంటి వెలుగు శిబిరాలు ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రంలో అందత్వ సమస్యను పూర్తిస్థాయిలో పరిష్కరిం చడమే ధ్యేయంగా కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. గ్రామంలో ప్రతి ఒక్కరికి కంటి పరీక్షలు నిర్వహించిన అనంతరమే శిబిరం ముగిస్తారన్నారు. కంప్యూటర్ ద్వారా కంటిని పరీక్షించి.. సాధారణ కంటి సమస్యలు ఉన్న వారికి తక్షణమే రీడింగ్ గ్లాసులతో కళ్లద్దాలు అందిస్తారన్నారు. దూర దృష్టి ఇతర కంటి సమస్యలు ఉంటే బార్‌కోడ్ విధానం ద్వారా... పది రోజుల్లో కళ్లద్దాలను ఆశా, ఆరోగ్య కార్యకర్తలు ఇంటి వద్దకే వచ్చి అందిస్తారని పేర్కొన్నారు. తొలిరోజైనా గురువారం నియోజకవర్గ పరిధిలోని పటాన్‌చెరు పట్టణంతోపాటు మండల పరిధిలోని భానూరు, రుద్రారం, చిట్కుల్, అమీన్పూర్ మండల పరిధిలోని సుల్తాన్పూర్, జిన్నారం, కాజిపల్లి, బొల్లారం పాత మున్సిపల్ కార్యాలయం, గుమ్మడిదల, కానుకుంట, అమీన్పూర్ మున్సిపల్ కార్యాలయం, తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని మహిళా భవనం, రామచంద్రపురం డివిజన్, భారతి డివిజన్ల పరిధిలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాలలో పాల్గొననున్నట్లు తెలిపారు. నియోజకవర్గ పరిధిలోని అన్ని స్థాయిల ప్రజాప్రతినిధులు కార్యక్రమాల్లో పాల్గొని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు.

గాలిపటం ఎగురవేస్తుండగా.. విద్యుద్ఘాతంతో బాలుడు మృతి

నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

విద్యుత్ వైర్లపై పడిన గాలిపటాన్ని తీసుకోవడానికి ప్రయత్నిస్తూ విద్యుద్ఘాతానికి గురై బాలుడు మృతి చెందాడు. ఈ విషాదకర ఘటన బొల్లారం మున్సిపాల్టీ పరిధిలో మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మున్సిపాల్టీ పరిధిలోని మల్లన్న బస్తీకి చెందిన రిషి(12) అనే బాలుడు మంగళవారం గాలిపటాన్ని ఎగురవేస్తుండగా విద్యుత్ వైర్లపై పడింది. దాన్ని తీసుకునే ప్రయత్నం చేస్తుండగా.. విద్యుద్ఘాతానికి గురై అక్కడికక్కడే మృతి చెందాడు.

మృతుని కుటుంబానికి ఆనంద్ కృష్ణారెడ్డి చేయూత..

బాలుడు మృతి గురించి తెల్సుకున్న బొల్లారం బీజేపీ నాయకుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి బుధవారం మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. అనంతరం పటాన్‌చెరు ప్రభుత్వాస్పత్రికి వెళ్లి.. పోస్టుమార్టం సమయంలో బాలుడి తల్లిదండ్రులకు మనోధైర్యాన్ని కల్పించారు. మృతుని స్వగ్రామం కృష్ణా జిల్లా నందిగామ కావడంతో.. అక్కడికి



వెళ్లడానికి అంబులెన్స్ మాట్లాడి రవాణ ఖర్చు మొత్తాన్ని బాధితులకు ఆనంద్ కృష్ణారెడ్డి అందజేశారు. అందులో భాగంగా తక్షణ సాయంగా రూ. 10వేలు అందజేశారు. అలాగే తక్షణమే ప్రభుత్వం స్పందించి బాలుడి కుటుంబాన్ని ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కాగా తమ కుటుంబానికి ఆపద సమయంలో వెన్నంటి ఉండి తమలో మనో ధైర్యాన్ని నింపినందుకు, ఆర్థికంగా తమను ఆదుకున్నందుకు బాధిత కుటుంబ సభ్యులు ఆనంద్ కృష్ణారెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

కొండారెడ్డిపల్లి రైతులకు పట్టా పాస్ పుస్తకాలివ్వాలి



నవతెలంగాణ-జోగిపేట

ఆందోల్ మండల పరిధిలోని కొండారెడ్డిపల్లి గ్రామ రైతులకు సర్వేనెంబర్ 6లోని భూమి ఆన్లైన్లో నమోదు చేసి వెంటనే పట్టా పాస్ పుస్తకాలు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు. బుధవారం రైతులతో కలిసి స్థానిక తహసిల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అనేక ఏండ్లుగా భూమి కాస్తు చేసుకుంటూ సాగుల ఉన్న రైతులకు పట్టాలు ఇవ్వడంలో అధికారులు తీవ్రంగా నిర్లక్ష్యం వహిస్తున్నారని ఆరోపించారు. పట్టా పాస్‌బుక్కు లేకపోవడంతో రైతుబంధు, రైతుబీమా వంటి సౌకర్యాలకు నోచుకోలేక పోతున్నారన్నారు. గ్రామ రైతుల భూ సమస్యలు పరిష్కరించి రైతులందరికీ పట్టాపాస్ పుస్తకాలివ్వాలని, రైతుల పట్ల నిర్లక్ష్యంగా వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. భూ సమస్యలు పరిష్కరించాలని గత కొన్ని రోజులుగా తహసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకుండా పోయిందన్నారు. భూమి ఉన్న రైతులు చనిపోయి కొత్త పాస్ పుస్తకం రాక రైతు బీమా సౌకర్యం నోచుకోలేని కుటుంబాలు చాలా ఉన్నాయని, తక్షణమే రైతులకు పట్టపాస్ పుస్తకాలు ఇచ్చి రైతు కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. జిల్లాలో రైతుల సమస్యలు పరిష్కరించడంలో అధికారులు కాలయాపన చేస్తున్నారని, ఇది మంచి పద్ధతి కాదన్నారు. జిల్లా నలుమూలల ఎక్కడెక్కడ భూ సమస్యలు ఉంటే వాటిని గుర్తించి సత్వర పరిష్కారం చేయాలని ఆయన కోరారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. సీపీఐ(ఎం) అందోల్ నియోజకవర్గం కన్వీనర్ డి. విద్యాసాగర్, రైతులు దుర్గయ్య, రాములు, అడివయ్య, మానయ్య, కేతవత్ భీమ్లా నాయక్, సోముల బాలయ్య తదితరులు పాల్గొన్నారు.

2013 చట్ట ప్రకారమే భూములు తీసుకోవాలి

నవతెలంగాణ-జహీరాబాద్

బలవంతపు సేకరణను ఉపసంహరించుకుని 2013 చట్ట ప్రకారమే భూములను తీసుకోవాలని భూ నిర్వాసితుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆశప్ప అన్నారు. ఈ మేరకు బుధవారం ఆర్డీఓ కార్యాలయంలో వినతిపత్ర అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం చట్ట విరుద్ధమైన ప్రకటన చేస్తూ బలవంత భూసేకరణ చేయాలని చూస్తున్నదని ఆరోపించారు. గత నెలలో రైతులకు సమాచారం ఇవ్వకుండా ముందస్తు సమావేశం ఏర్పాటు చేయకుండా నోటిఫికేషన్లు ఇచ్చారన్నారు. గతంలోనే ఇచ్చిన 11/1 నోటిఫికేషన్‌కు (ప్రైమరీ నోటిఫికేషన్)రైతులందరూ సమాధానం ఇచ్చారన్నారు. అధికారులు తిరిగి సమాధానం ఇవ్వకుండా మరో నోటిఫికేషన్ ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు.



ఈ చట్ట విరుద్ధమైన నోటిఫికేషన్ చెల్లదంటూ ఆర్డీఓ కార్యాలయానికి రైతులు వినతి పత్రాలు అందజేశారన్నారు. 2013 భూ సేకరణ చట్టం ప్రకారమే అధికారులు నడుచుకోవాలన్నారు. నిమ్జ్ భూ నిర్వాసితులు, రైతులు పాల్గొన్నారు.

ఓడిఎఫ్ ప్లస్ గ్రామంగా తీర్చిదిద్దుదాం



నవతెలంగాణ-పటాన్‌చెరు

అందరి భాగస్వామ్యంతో రుద్రారం గ్రామపంచాయతీని ఓడిఎఫ్ ప్లస్ గ్రామంగా తీర్చిదిద్దుదామని సర్పంచ్ సుధీర్ రెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని రుద్రారం గ్రామంలో గ్రామ సభ నిర్వహించారు. సమస్యలపై చర్చించారు గ్రామ ప్రజలు ఇచ్చిన ఫిర్యాదులు వెంటనే పరిష్కరించాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. గ్రామాన్ని ఓడిఎఫ్ ప్లస్‌గా తీర్చిదిద్దాలని అందుకు గ్రామ ప్రజలు సహకరించాలని అన్నారు. ఇంటిలోని చెత్తను పొడి చెత్త తడి చెత్తగా వేరువే రుగా చేసి చెత్తను తీసుకునే వ్యక్తికి ఇవ్వాలన్నారు. రహదారిని దాటేటప్పుడు చుట్టుపక్కల వాహనాలను గ్రహించి రోడ్డు దాటాలన్నారు. స్కూలు వద్ద విద్యార్థులు జాతీయ రహదారిని దాటడానికి ఇబ్బందులు పడుతున్నారని ఆయన దృష్టికి రాగా.. విద్యార్థులను క్షేమంగా రోడ్డు దాటించడానికి ఒక వ్యక్తిని నియమిస్తానన్నారు. అంతేకాకుండా వారికి తన సొంత డబ్బులతో వేతనం ఇస్తానన్నారు. నీటిని పొదుపుగా వాడుకోవాలన్నారు. పంచాయతీ పరిధిలో కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేస్తామని.. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సహాయ సహకారాలతో రోడ్లు నిర్మాణం చేపడతామన్నారు. గ్రామ సభ విజయవంతం చేసిన వార్డు సభ్యులకు, గ్రామ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

'బెస్ట్ అవైలబుల్ స్కీం' కోసం దరఖాస్తులు ఆహ్వానం

నవతెలంగాణ-సంగారెడ్డి

షెడ్యూల్డ్ కులాలకు చెందిన విద్యార్థులకు ఉన్నత ప్రమాణాలతో కూడిన ఇంగ్లీష్ మీడియం విద్యను అందించేందుకు బెస్ట్ అవైలబుల్ పథకం కింద ఆసక్తి గల పాఠశాలల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ ఇన్చార్జ్ ఉపసంచాలకులు జగదీష్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసుకునే విద్యాసంస్థలు విద్యాబోధనలో ఉన్నత ప్రమాణాలు కలిగి ఉండాలన్నారు. గత ఐదేండ్లలో 10వ తరగతి ఫలితాలలో 90 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత పొంది ఉండాలన్నారు. అందులో 50 శాతం మంది విద్యార్థులు ప్రథమ శ్రేణిలో ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. విద్యతో పాటు విద్యార్థి సమగ్ర అభివృద్ధికోసం సాంస్కృతిక కార్యక్రమాలు, ఆట, పాటల యందు తగు ఏర్పాటు కలిగి ఉండాలన్నారు. ఈ పథకం క్రింద దరఖాస్తు చేసుకొను వారు సీబీఎస్ సి/ఐ సి ఎస్ సి/యస్.యస్.సి బోర్డు గుర్తింపు పొంది ఉండాలని తెలిపారు. పాఠశాలలో రెసిడెన్సియల్ సౌకర్యం ఉంటే వారికి రెసిడెన్సియల్ విద్యార్థులను కేటాయించి ప్రతి విద్యార్థికి విద్యా బోధన, వసతి, భోజనం ఏర్పాటు నిమిత్తం మరియు పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు, యునిఫారం మొదలగునవి సరఫరా చేయాల్సి ఉంటుందన్నారు. హాస్టల్ వసతి లేని పాఠశాలలకు డే- స్కాలర్‌లను కేటాయించి వారికి విద్యా బోధన మరియు బోధన సామగ్రితో పాటు యూనిఫాం మొదలగు వాటి నిమిత్తం పాఠశాల డే - స్కాలర్ ఫీజు ను లేదా జిల్లా స్థాయి కమిటి నిర్ణయించిన ప్రకారము ఫీజు ప్రతి విద్యార్థికి చెల్లిస్తారని తెలిపారు. ఆసక్తి, అర్హతలు కలిగి ఉన్న ఇంగ్లీష్ మీడియం పాఠశాలల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు పేర్కొన్నారు. దరఖాస్తు ఫారములు సంగారెడ్డి జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి కార్యాలయంలో లభిస్తాయని, పూర్తి చేసిన దరఖాస్తులను అదే కార్యాలయంలో అందజేయాలని సూచించారు. దరఖాస్తులను నమోదు చేసుకోవడానికి ఈనెల 31 చివరి తేదీ అన్నారు. ఇతర వివరాల కోసం జిల్లా షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి కార్యాలయంలో నేరుగా, లేదా 8179715513లో సంప్రదించవచ్చని సూచించారు.

ఉచిత ఫౌండేషన్ కోర్స్ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఎస్సీ అభ్యర్థులకు గ్రూప్-2, 3, 4 పోటీ పరీక్షలపై మూడు నెలల ఉచిత ఫౌండేషన్ కోర్సు (నాన్ రెసిడెన్సియల్ పద్ధతిలో శిక్షణ) నిర్వహించనున్నట్లు జిల్లా ఉప సంచాలకులు జగదీష్ ఒక ప్రకటనలో తెలిపారు. షెడ్యూల్డ్ కులాల(ఎస్సీ)కు చెందిన అభ్యర్థులు నిర్దేశిత వెబ్సైట్ www.tsstudy- circle.co.inలో ఈ నెల 17 నుంచి 31వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.3 లక్షలకు మించరాదని, ఏదైని డిగ్రీ ఉత్తీర్ణులైన నిరుద్యోగ అభ్యర్థులు అర్హులని పేర్కొన్నారు. జనవరి 2022 తర్వాత తీసుకున్న ఆదాయ ధ్రువీకరణ పత్రం సమర్పించాలన్నారు. గతంలో జిల్లా స్టడీ సర్కిల్లో, హైదరాబాద్లో ప్రధాన స్టడీ సర్కిల్లో శిక్షణ పొందిన వారు, ప్రస్తుతం ఇతర కోర్సులు చదువుతున్నవారు అనర్హులని స్పష్టం చేశారు. అభ్యర్థుల ఎంపిక మెరిట్ ఆధారంగా ఉంటుందని, పూర్తి వివరాలకు పై చూపిన వెబ్సైట్లో పరిశీలించాలన్నారు.సందేహాల నివృత్తికి ఫోను నెంబరు 9866187330/ 9849907051లలో సంప్రదించవచ్చని సూచించారు.

కంటి సమస్యలకు చక్కటి అవకాశం



నవతెలంగాణ-న్యాల్‌కల్

కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి కంటి వెలుగు ఓ చక్కటి అవకాశం అని.. ఈ కార్యక్రమాన్ని ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని డీఎల్పీఓ రాఘవ రావు, ఎంపీడీఓ వెంకటరెడ్డి అన్నారు. రెండో విడతలో భాగంగా మండలంలోని రుక్మాపూర్, న్యాల్‌కల్, ముంగి మూడు గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం కానుంది. ఈ మేరకు బుధవారం కంటివెలుగు కేంద్రాలను వారు పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ.. ఎంపీపీ అంజమ్మ, జెడ్పీటీసీ స్వప్న భాస్కర్‌లు నేడు ఆయా కేంద్రా లను ప్రారంభిస్తారన్నారు. 18 ఏండ్లు నిండిన ప్రతీ ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూసుకోవాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు. నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని సంబంధిత అధికారులకు సూచించారు. మెడికల్ ఆఫీసర్లు మనోహర్ చక్రవర్తి, శ్వేత ప్రియ, సర్పంచులు స్వరూప, ముంగి అనిత, శివ శంకరయ్య స్వామి, మండల నాయకులు నరసింహారెడ్డి, శివ స్వామి, శ్రీనివాస్ రెడ్డి, సెక్రటరీ కృష్ణ ప్రతాప్ రెడ్డి, గోపికృష్ణ, వివిధ శాఖల అధికారులు వైద్య సిబ్బంది ఆశా వర్కర్లు ఉన్నారు.

దళిత టీచర్‌పై దాడి చేసిన మతోన్మాదులను అరెస్టు చేయాలి

నవతెలంగాణ-జోగిపేట

దళిత టీచర్ మల్లికార్జున్‌ను కులం పేరుతో అవమానించి దాడి చేసిన మనువాదులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు అతిమెల మాణిక్ డిమాండ్ చేశారు. దాడిని నిరసిస్తూ బుధవారం జోగిపేట్ పట్టణంలోని ప్రధాన రహదారిపై దళిత సంఘాల ఆధ్వర్యంలో రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజామాబాద్ జిల్లా కోటగిరి జిల్లా పరిషత్ హైస్కూల్లో పనిచేస్తున్న సైన్స్ దళిత టీచర్ మల్లికార్జున్ వినాయక పండుగ సందర్భంగా చందా ఇవ్వలేదని రెచ్చగొట్టి బిజెపి విహెచ్పి మతోన్మాదులు కులం పేరుతో అవమానించి నిర్బంధించి దాడి చేయడానికి తీవ్రంగా ఖండించారు. తెలంగాణ రాష్ట్రంలో అధికారం లేకపోతేనే దళితులు మైనార్టీలు బీసీలు మహిళలపై దాడులు చేస్తున్నారనీ, అధికారంలో ఉంటే ప్రజల పరిస్థితి ఏంటో ఇప్పుడు పరిశీలన చేసుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా బీజేపీ పాలిత రాష్ట్రాల్లో దళితులు మైనార్టీలు మహిళలు గిరిజనులు బీసీల పైన పెద్ద ఎత్తున దాడులు చేస్తున్నారని అన్నారు. దాడులు



చేసినవారిని వెంటనే అరెస్టు చేయాలని ఎస్సి అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. సీఐటీయూ జిల్లా సహయ కార్యదర్శి విద్యాసాగర్, దళిత సీనియర్ నాయకులు డాకుర్ మల్లేష్, బీఎస్పీ అందోల్ నియోజకవర్గం ఇంచార్జ్ దుర్గయ్య, సమత సైనిక జిల్లా అధ్యక్షులు బాలరాజ్, ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మహేష్,దళిత నాయకులు శ్రీకాంత్, కర్ణాకర్ తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసిత ఆడపిల్లలకు అన్యాయం చేస్తారా?

- పెళ్లయితే పరిహారం ఇవ్వరా?
- 84 మంది తల్లులకు మొండిచేయి
- మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్, మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి

నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం గౌరవెల్లి ప్రాజెక్టులో నిర్వాసితులైన 84 మంది పెళ్లయిన ఆడపిల్లలకు ప్రభుత్వం పరిహారం చెల్లించకుండా అనేక ఇబ్బందులకు గురి చేస్తోందని నిర్వాసిత మహిళలు అన్నారు. బుధవారం నిరసన తెలియజేస్తున్న నిర్వాసితులకు కాంగ్రెస్ శ్రేణులు మద్దతు అందించాయి. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో ప్రాజెక్టు మొదలైందని, అప్పటి ప్రభుత్వమే 75 శాతం పనులు పూర్తి చేసిందన్నారు. మిగిలిన పనులను టీఆర్ఎస్ ప్రభుత్వం 14 సంవత్సరాలైనా పూర్తి చేయకపోవడం వారి అసమర్థ పాలనకు నిలువుటద్దమన్నారు. ప్రాజెక్టు రీడిజైన్ పేరుతో తెలంగాణ ప్రభుత్వం నిర్మాణాన్ని పెంచి రైతులకు అన్యాయం చేసిందన్నారు. మల్లన్న సాగర్, రంగనాయక ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు ఏ విధంగా అయితే పరిహారం చెల్లించారో... గౌరవెల్లి ప్రాజెక్టు నిర్వాసితులకు ఎందుకు చెల్లించలేకపోతున్నారని ప్రశ్నించారు. ప్రాజెక్టు నిర్మాణానికి ఎవరూ అడ్డు కాదని, నిర్వాసితులకు అన్యాయం జరిగితే మాత్రం కాంగ్రెస్ పార్టీ ఊరుకోదని హెచ్చరించారు. అన్నింటా ఆడపిల్లలకు పెద్ద పీట వేస్తున్నామని చెప్పుకుంటున్న తెలంగాణ ప్రభుత్వం ఈ నిర్వాసిత ఆడపిల్లలకు ఎందుకు అన్యాయం చేస్తోందని ప్రశ్నించారు. మాజీ సీఎస్ సోమేశ్ కుమార్ ఛాంబర్‌లో చాయ్, బిస్కెట్లకు ఖర్చు చేసిన రూ.8 కోట్లలో 20 శాతం ఈ నిర్వాసిత ఆడపిల్లలకు ఖర్చు చేయలేకపోతున్నారా అని ప్రశ్నించారు.



84 మంది పెళ్లయిన నిర్వాసిత ఆడపిల్లలకు పరిహారం చెల్లించి, ప్రాజెక్టు పనులు పూర్తి చేసి మెట్ట ప్రాంత రైతులకు నిరందించాలని కోరారు. మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ నిర్వాసితుల న్యాయబద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. సీఎం కేసీఆర్ హుస్నాబాద్ ప్రాంతం అంటే సెంటిమెంట్ అని చెప్పుకుంటూనే ఇలా అన్యాయం చేయడం ఏంటని ప్రశ్నించారు. 2014లో కుర్చీ వేసుకుని ప్రాజెక్టు పూర్తి చేస్తానన్న ముఖ్యమంత్రి కేసీఆర్ ఇప్పటికీ ప్రాజెక్టు పూర్తి చేయకపోవడం శోచనీయమని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మహిళలకు పరిహారం చెల్లించి ప్రాజెక్టు పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో అక్కన్నపేట మండల అధ్యక్షులు జంగపెల్లి ఐలయ్య, హుస్నాబాద్ సింగిల్ విండో చైర్మన్ బొలిశెట్టి శివయ్య, హుస్నాబాద్ మాజీ సర్పంచ్ లింగమూర్తి, హుస్నాబాద్ మండల అధ్యక్షులు బంక చందు, మంద ధర్మయ్య, రవీంద్రరావు, కంది తిరుపతిరెడ్డి, గుడాటిపల్లి సర్పంచ్ బద్దం రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ బుర్ర ప్రభాకర్ గౌడ్, అక్కన్నపేట యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు పాంద్రాల దాము, సింగిల్ విండో వైస్ చైర్మన్ ఎగ్గిడి ఐలయ్య, అక్కన్నపేట సర్పంచ్ ముత్యాల సంజీవరెడ్డి, కట్కూరు సింగిల్ విండో వైస్ చైర్మన్ ముకుందారెడ్డి, మల్లంపల్లి మాజీ ఎంపీటీసీ మేక నారాయణ, అక్కన్నపేట మైనార్టీ సెల్ అధ్యక్షులు అక్బర్, సింగిల్ విండో డైరెక్టర్ బండి కుమార్, వెన్నరాజు,మంద పరశురాం, ఉల్లింగుల రాజు, మునిరాజ్, వల్లపు పరుశురాం తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఎన్టీఆర్ ఆరాధ్య దైవం

నవతెలంగాణ-గజ్వేల్



మాజీ సీఎం దివంగత ఎన్టీఆర్ పేదలకు ఆరాధ్య దైవమని ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ అభిమాన సంఘం ఆధ్వర్యంలో గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్టీఆర్ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఎన్టీఆర్ పేదలకు పట్టెడు అన్నం పెట్టారన్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యం, జనతా వస్త్రాలు అందించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కిందన్నారు. రానున్న కాలంలో తెలుగుదేశం పార్టీ గజ్వేల్ నియోజకవర్గంలో తిరిగి తన సత్తా చాటుకుంటుందని ఆశా భావం వ్యక్తం చేశారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున గజ్వేల్‌లో ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమాన సంఘం నాయకులు సుభాష్ చంద్రబోస్, ఆర్కే శ్రీనివాస్, కళ్యాణ్కర్ శ్రీనివాస్, పరుచూరు రాజు, రాము. శ్రీధర్. ప్రసాద్. పేపర్ శ్రీనివాస్, గుండెనపల్లి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.